

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అన్నమయ్య
పేజీలు 8
గురువారం | 6 నవంబర్ 2025

## వరుస కథనాలతో కదలిన ఏసీబీ అధికారులు

**-ఏసీబీ దాడితో దద్దరిల్లిన రాజంపేట సబ్ రిజిస్టర్ కార్యాలయం..**
**-రూములకు తాళాలు వేసుకొని పరారైన స్టాంప్ వెండర్స్**
**-8 మంది ఏసీబీ అధికారులు సోదాలు**



**రాజంపేట మేజర్ న్యూస్:** రాజంపేట సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో జరుగుతున్న అవినీతిని అరికట్టేందుకు బుధవారం రాష్ట్రవ్యాప్తంగా 120 సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో ఏసిబి అధికారులు సోదాలు చేపట్టారు. అందులో భాగంగానే పార్లమెంట్ కేంద్రమైన రాజంపేట సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఉదయం 11 గంటల నుండి ఏసీబీ అధికారులు సోదాలు చేపట్టారు రాజంపేట సబ్ రిజిస్టర్ శ్రీనివాసులు సెలవు పెట్టడంపై పలు పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా గత కొంతకాలం నుండి రాజంపేట సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అవినీతి భారీ స్థాయిలో జరుగుతోందని పత్రికల్లో కూడా కథనాలు వెలుపడ్డాయి. దీనికి తోడు ఇక్కడ జరుగుతున్న అవినీతిపై అధికారుల దృష్టికి కూడా తీసుకువెళ్లినట్లు సమాచారం. ముఖ్యంగా ప్రభుత్వ భూములను అడ్డదిడ్డంగా రిజిస్ట్రేషన్లు చేయడంతో పలు అనుమానాలకు తావిస్తుంది. గతంలో కూడా ఏసీబీ అధికారులు రాజంపేట సబ్‌రిజిస్టర్ కార్యాలయంలో దాడులు నిర్వహించారు. ప్రధానంగా స్టాంపు రైటర్లు, అధికారులు కుమ్మక్కై భారీస్థాయిలో అవినీతికి పాల్పడుతున్నట్లు ఆరోపణలు కూడా వచ్చాయి. దీంతో ఒక్కసారిగా ఏసీబీ అధికారులు దాడి చేయడం తో స్టాంపు రైటర్లు రూములకు తాళాలు వేసుకుని పరారయ్యారు. ఉదయం




మిగతా 2లో



# ఊసరవెల్లి

**లోపల సెటిల్మెంట్,,బయట ఆర్గ్యుమెంట్,,**

◆ సొంత పార్టీ కార్యకర్తలను నియంత్రించడమే పని,, ◆ ఊసరవెల్లికి మించి ఆ కట్టప్ప రాజకీయం,,
◆ అంతా నాదే అంటూ హంగామా,, ◆ దోచుకోవడం పైనే అతనికి అమితమైన ప్రేమా

**ఊసరవెల్లి కూడా అతనిని చూస్తే అరెరే ఇతను ముందే పుట్టి ఉంటే నాకు ఊసరవెల్లి అనే పేరు పెట్టే వారు కాదు కదా అని అనుకునేలా,ఇన్నాళ్లు బాహుబలిలో కట్టప్ప నీమించి పోయేలా రాజంపేట నియోజకవర్గంలో ఒక ఎల్లో మిక్సింగ్ నాయకుడిని చూసి ప్రజలతో పాటు తెలుగు తమ్ముళ్లు కూడా ముక్కున వేలేసుకుంటున్నారు.ఇతని శరీరం కోస్తే రక్తం కూడా పసుపు రంగులో వస్తుంది అనేలా ప్రగల్భాలు పలికే ఆయన గారికి అసలు రంగు మాత్రం ములుగు కలర్‌లోనే ఉంటుందని, కేవలం ధనార్జనే లక్ష్యంగా టిడిపిని అడ్డం పెట్టుకొని బాగానే వెనకేసుకున్నారనే విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి.**




**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:**నేను ఒకడి గడప తొక్కను,ఎవడైనా నా గడప తొక్కితే కాదనను అనే టైప్‌లో రాజంపేట నియోజకవర్గం లోని ఒక టిడిపి నాటకాల రాయుని దెబ్బకి సొంత పార్టీ నేతలే తలలు పట్టుకుంటున్నారు.సొంత పార్టీ నేతల మీదే పిర్యాదులు చెందడం,వారికి వ్యతిరేకంగా మరొకరికి వెనకనుండి మద్దతు ఇవ్వడం ఇతనికి వెన్నతోపెట్టిన విద్య.తనకు నచ్చకపోతే అవతల ఎవరైనాసరే వారిని వైసీపీ మద్దతు దార్లు అంటూ ప్రచారం చెయ్యడం,తనకు లాభం వస్తుంది అంటే వైసిపి వారికి లోపాయికారి మద్దతు ఇస్తూ టీడీపీ వారిని సైడ్ చేసేలా ఇతను చేసే హంగామా అంతా ఇంతా కాదని తెలుగు తమ్ముళ్లు ఈ కట్టప్ప పోట్ల గురించి కథలు కథలుగా మాట్లాడుకుంటున్నారు.

### లోపల సెటిల్మెంట్,బయట ఆర్గ్యుమెంట్,,

ఎక్కడైనా అధికారపక్షం ప్రతిపక్షం ఉంటుంది. సినిమాలలో కూడా హీరో విలన్ ఉంటారు. అయితే రాజంపేట టిడిపిలో మాత్రం ఒక వ్యక్తి తానే హీరోగా, తానే విలన్‌గా, కానీ డైరెక్టర్‌గా అవతారం ఎత్తి అటు టిడిపి క్యాడర్ను ముంచుతూ, ఇటు భవిష్యత్తులో తాను చేసిన కబ్జాలకు, సెటిల్మెంట్లకు ఎటువంటి ఇబ్బంది లేకుండా వైసీపీకి అనుగుణంగా

మిగతా 2లో




## హత్యరాల స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన చమర్తి

**-పూర్ణ కుంభ స్వాగతం పలుకుతున్న ఆలయ అర్చకులు**

**రాజంపేట,మేజర్ న్యూస్:** కార్తిక పౌర్ణమి సందర్భంగా రాజంపేట నియోజకవర్గం పరిధిలోని హత్యరాల దేవస్థానం నందు జరిగిన శ్రీశ్రీశ్రీ కామాక్షి సమేత త్రేతేశ్వర స్వామివారి కల్యాణ మహోత్సవమునకు ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు హాజరైన రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం

మిగతా 2లో

## చిట్వేలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్

**-కలెక్టర్ నిశాంత్ కుమార్,ఎమ్మెల్యే అరవ శ్రీధర్, కూడా చైర్మన్ ముక్కారూపానంద రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ జయ ప్రకాష్ నూతన భవన శిలాఫలకాన్ని ప్రారంభించారు**

**చిట్వేలి మేజర్ న్యూస్:** అందరికీ అందుబాటులో ఉండాలన్న లక్ష్యంతో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని 2014లో ఏర్పాటైన అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కోటి 65 లక్షలతో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని మంజూరు చేశారు. ఎట్టకేలకు కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రారంభానికి హంగులు దిద్దుకుని ప్రారంభ దిశకు చేరింది. బుధవారం, చిట్వేలిలో అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, కూడా చైర్మన్ రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ మొక్క

మిగతా 2లో





# మతాలకు అతీతంగా శివాలయంలో అల్పాహారం ఏర్పాటుచేసిన ముస్లిం సోదరుడు షంషీర్ భాష

రైల్వే కోడూరు మేజర్ న్యూస్: కోడూరు పట్టణంలోని శివాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా బిస్మిల్లా బిర్యానీ సెంటర్ అధినేత ముస్లిం సోదరుడు షంషీర్ భాష మతాలకు అతీతంగా గత పది సంవత్సరాలుగా హిందూ ముస్లింలు అంటూ మతాలపరంగా వేరు కాదు మనుషులంతా ఒకే మతం ఒకే కులం అనే నినాదంతో శివాలయంలో ప్రతి సంవత్సరం కార్తీక పౌర్ణమి రోజున గత పది సంవత్సరాలు ముస్లిం సోదరుడు అల్పాహార విందు ఏర్పాటు చేయడం జరిగినదని సుమారు శివాలయంలో 1500 మందికి అల్పాహార విందు ఏర్పాటు చేయడం జరిగిందని షంషేర్ భాష తెలిపారు.

# ఊసరవెల్లి

**(మొదటి పేజీ తరువాయి)**వ్యవహరిస్తూ, లోపల సెటిల్మెంట్, బయట ఆర్గుమెంట్లు అనేలా వ్యవహరిస్తున్న తీరు చూస్తుంటే పసుపుతోలు కప్పుకున్న ఊసరవెల్లిని ఇప్పుడే చూస్తున్నామంటూ పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. వైసిపి నాయకులతో కలిసి చీకట్లో సెటిల్మెంట్లు చేస్తూ, తెలుగు రాగానే వారిపైనే ఆరోపణలు చేస్తూ, దొంగే దొంగ దొంగ అంటూ అరుస్తున్న తీరు చూస్తుంటే టిడిపిలో ఇలాంటి కట్టప్పలు ఎంతమంది ఉన్నారో అని తల పట్టుకునే పరిస్థితి. ఇలాంటి విషయాలపై పార్టీ అధిష్టానంతోపాటు రాజంపేట టిడిపి ఇన్చార్జి కూడా లోతుగా విచారణ చేపడుతున్నడంతో అయ్యగారి భాగవతాలు ఒక్కొక్కటి బయటకు వస్తున్నాయి. ఇప్పటికే రాజంపేట ప్రాంతంలో అనేక సెటిల్మెంట్లలో ప్రధాన పాత్ర పోషిస్తూ, ప్రభుత్వ భూములను దోచేస్తూ నేను తప్ప రాజంపేటలో నిజమైన టిడిపి కార్యకర్త లేనట్లు బిల్డప్ కొడుతున్న ఈ నాయకుడికి బాగోతం అతి త్వరలోనే బయటపడనుందని, ఇప్పటికే అధిష్టానంవద్దకు ఆయనచేసే హంగామాలు అన్నిచేరాయని పలువురు తెలియజేస్తున్నారు.

### నేను తప్ప ఎవరూ బాగుపడకూడదు,,

కుటుంబ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తెలుగుదేశం కార్యకర్త ఎవరైనా కొంచెం పచ్చగా కనిపిస్తే చాలు వెంటనే ఆ ప్రమేయం లేకుండా ఎలా జరుగుతుందని ఆ కార్యకర్త అర్థం కలిగించే వరకు ఆగని అసలు సిసలు నకిలీ నాయకులకు అతి త్వరలోనే బుద్ధి చెప్పేందుకు రంగం సిద్ధమైంది. తన స్వార్థ ప్రయోజనాల కోసం ఎవరు గొంతు కోయడానికైనా సిద్ధపడే ఇలాంటి నాయకుల వలన రేపటి ఎన్నికల్లో కూడా ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది. ఇప్పటికే రాజంపేట నియోజకవర్గంలో ఇంచార్జ్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత చమర్తి జగన్ మోహన్ రాజు ఇలాంటి వారి పై ప్రత్యేక దృష్టి సారించినట్లు సమాచారం. ఎందుకంటే ఇంతవరకు ఈ నియోజకవర్గంలో ఈయన మాయమాటలు నమ్మి అనేకమంది నాయకులు కూడా బొక్క బోర్లా పడ్డారు. అయితే ఎంతోమందికి విద్యాబుద్ధులు నేర్పుతున్న టిడిపి ఇన్చార్జ్ ఇలాంటి నాటకాల నాయకులకు కూడా బుద్ధి చెప్తే పార్టీ మరింత బలోపేతంగా ముందుకు వెళ్లడమే కాకుండా కార్యకర్తలు కూడా సంతోషంగా ఉంటారని పలువురు తెలియజేస్తున్నారు. మొత్తానికి ఊసరవెల్లి సిగ్గుపడేలా వ్యవహరిస్తున్న ఈ కట్టప్ప అన్నం పెట్టే పార్టీకే సున్నం పెట్టేలా వ్యవహరిస్తు ఉండడం దురదృష్టకరం.

# కార్తీకశోభను వెదజల్లుచున్న ఆలయాలు



**కలికిరి మేజర్ న్యూస్:** మండలం లోని ఆలయాలు కార్తీక శోభను సంతరించుకున్నాయి. కార్తీక మాసాన్ని పురస్కరించుకొని అన్ని ఆలయాలు కొత్త కొత్త రంగులతో, విద్యుత్ కాంతులతో కొత్త హంగులను సంతరించుకున్నాయి. ముఖ్యంగా శైవ క్షేత్రాలలో, స్థానిక శ్రీ ప్రసన్న పార్వతీ సమేతసోమేశ్వర స్వామి ఆలయంలో భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతోదీపాలు వెలిగించి, అభిషేకాలు నిర్వహించి పూజలు నిర్వహించారు. సాయంత్రం వేళ జ్వాలాతోరణం ఏర్పాటు చేసి, దివ్యదర్శనం కలిగించారు. అన్ని సైవక్షేత్రాలు శివనామ స్మరణాలతో మారు మ్రోగాయి. కలికిరి పట్టణంలోని కన్యకా పరమేశ్వరి ఆలయం గుండ్లూరులోని చెన్నకేశవ ఆలయంలో భక్తులు కిటకిటలాడరు. భక్తులను దృష్టిలో పెట్టుకొని ఆలయాలు వద్ద పోలీసులు భద్రత ఏర్పాట్లు చేసి సిబ్బందితో పర్యవేక్షించారు. అన్ని ఆలయాల్లో పూజానంతరం తీర్థప్రసాదాల వితరణ జరిగింది.



# హత్యరాల స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన చమర్తి





**(మొదటి పేజీ తరువాయి)** పలికారు. అనంతరం కార్తీకమాసం కార్తీక పౌర్ణమి రోజున జరిగే శివపార్వతుల కల్యాణోత్సవంలో ఆలయ వేదమంత్రత్సవాల మధ్య స్వాములవారికి పూజలు అర్చనలు అభిషేకాలు చేయించడం జరిగినది. అనంతరం అక్కడ భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో హత్యరాల దేవస్థానం చైర్మన్ పూల నాగమణి, నరసింహులు, కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు, ఆలయ ఈవో, పూజారులు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వరుస కథనాలతో కదలిన ఏసీబీ అధికారులు

**(మొదటి పేజీ తరువాయి)**నుండి కొనసాగుతున్న సోదరులపై మీడియా ప్రతినిధులు ఏసీబీ అధికారులను వివరణ కోరగా రికార్డును తనిఖీచేస్తూ పూర్తిస్థాయిలో విచా రణ చేపడుతున్నామన్నారు. ఈదాడిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

### పరారైన స్టాంపు వెండర్స్...

మూడు పువ్వులు ఆరు కాయలుగా.. రిజిస్ట్రేషన్లు చేసుకుంటూ కళకళలాడుతున్న స్టాంప్ వెండర్స్ ఒక్కసారిగా ఏసీబీ అధికారులు తనిఖీకి రావడంతో షాక్ కు గురయ్యారు. వెంటనే వారి బాగోతాలు బయటపడతాయని రూములకు తాళాలు వేసుకొని పరారయ్యారు. నిబంధనల ప్రకారం 200 మీటర్లు అవతల స్టాంపు వెండర్స్ ఉండాలి. కానీ అవేమి పట్టించుకోకుండా దర్జాగా కార్యాలయం చుట్టుపక్కల ఉన్నటువంటి రూములను అద్దెకి తీసుకొని జోరుగా అక్రమ వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. వీరిపై కూడా ఏసీబీ అధికారులు తనిఖీలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# చిట్వేలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్

**(మొదటి పేజీ తరువాయి)**రూపనంద రెడ్డి, యువ నాయకులు ముక్క సాయి వికాస్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు పాటూరు శ్రీనివాసులు రెడ్డి, ముఖ్య అతిథులుగా ప్రారంభోత్సవానికి వచ్చారు. వారికి కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు. ప్రభుత్వ లాంఛనాలతో జిల్లా కలెక్టర్ నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి ప్రముఖులతో కలిసి పూజలు నిర్వహించారు. ముందుగా వారికి గ్రామ పురోహితులు పూర్ణకుంభంతో ఆహ్వానం పలికారు. పాత ఆస్పత్రి భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో చిట్వేలి మండల ప్రజలు వైద్య సేవల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్న మాటలు వినపడగానే ఉన్నత స్థాయి అధికారులతో ఎమ్మెల్యే చొరవ చూపి మాట్లాడి నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించాలని కోరినట్లు తెలిసింది. అంగరంగ వైభవంగా నూతన ఆసుపత్రి భవనం కళకళలాడింది. అనంతరం నూతన భవనంలో ఉన్న సదుపాయాలను పూర్తిస్థాయిలో పరిశీలించారు. ఇంకేమన్నా అవసరాలు ఉన్న పూర్తి చేసేందుకు సహకరిస్తామని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు. జిల్లా వైద్య శాఖ అధికారులు కలెక్టర్ తో ఆస్పత్రి విషయాలను చర్చించారు పూర్తి వివరాలు కలెక్టర్కు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించినప్పుడే ప్రజల నుండి ప్రభుత్వానికి ప్రభుత్వ యంత్రాంగానికి మంచి గుడ్ విల్ ఉంటుందని ప్రజలను దృష్టిలో పెట్టుకొని వైద్య సేవలు నిర్వహించాల్సిన అవసరం ఉందని వైద్యానికి సంబంధించిన పరికరాలు మరి ఏవైనా అవసరమైతే మంజూరు చేస్తామని కూడా ఆయన తెలియజేశారు. ఎమ్మెల్యే అరవ శ్రీధర్, ముక్కరూపానంద రెడ్డి, మాట్లాడుతూ చిట్వేలి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఉద్దేశంతో అవసరమైన వసతులను ఆసుపత్రిలో ఏర్పాటు చేశామన్నారు. ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి మరిన్ని సదుపాయాలు ఏర్పాటు చేసేందుకు కూడా కృషి చేస్తామని సందర్భంగా తెలియజేశారు. పాత ఆస్పత్రి భవనంతో విసిగిపోయిన సిబ్బందికి ఉపశమనం దొరికిందని ప్రజలకు మంచి వైద్యం అందించాలని వైద్యులకు సిబ్బందికి సూచించారు. ప్రజల ఆరోగ్యం ప్రభుత్వానికి ప్రాధాన్యత గ్రామీణ ప్రాంతాల్లో కూడా నాణ్యమైన వైద్య సదుపాయాలు అందించేందుకు ప్రభుత్వం ఎప్పుడు కట్టుబడి ఉంటుందని తెలియజేశారు ఆరోగ్య కేంద్రం ప్రారంభం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని వారు వెల్లడించారు. దగ్గరుండి కూటమి నాయకులు ప్రారంభోత్సవానికి మూడు రోజుల నుండి కష్టపడి పనిచేసే రాత్రం పొగల్లు లెక్క చేయకుండా ఏర్పాట్లు చేసిన రాజు కుంట సర్పంచ్ టిడిపి నాయకులు గుత్తి నరసింహ, ను ఈ సందర్భంగా అభినందించారు. ప్రజాసేవలో అంకితభావంతో సేవలందిస్తున్న నరసింహ టీం సభ్యులందరినీ చిట్వేల్ హెల్ప్ లైన్ సొసైటీ సభ్యులను అందరూ పలకరించారు విషయాలు అడిగి తెలుసుకున్నారు. ప్రారంభం అనంతరం ఆరుబయట ప్రాంగణంలో చిట్వేల్ హెల్ప్ లైన్ సొసైటీ సభ్యులు కలెక్టర్ చేతుల మీదుగా చెట్లు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా డి ఎం హెచ్ ఓ లక్ష్మీనరసయ్య, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ శేఖర్, విష్ణు, చిట్వేలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ అబ్దుల్ వకీల్ అన్సారి, డాక్టర్ సల్మా, మార్కెట్ యార్డ్ చైర్మన్, ధనలక్ష్మి, విజయ్ కుమార్, విజయ కుమారి, ఇస్మాయిల్ భాష, వైద్య సిబ్బంది, కూటమి నాయకులు మాదాసు నరసింహ, మాజీ ఎంపీటీసీ శివకుమార్ రాజు, పెద్దం గారి సాయి, కొనిశెట్టి సుబ్బరాయుడు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అనాధాశ్రమంకోసం బియ్యం బట్టలు సేకరిస్తున్న విస్డం సెంట్రల్ స్కూల్ అధ్యాపక బృందం

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు మండలం స్థానిక కొత్త బజారులోని విస్డం సెంట్రల్ స్కూల్ ఆధ్వర్యంలోఅనాధ పిల్లల మరియు వృద్ధుల కోసం బియ్యము బట్టలు కావాలని చెప్పడంతో స్కూల్ విద్యార్థులు మేమున్నామని భరోసా ఇచ్చి స్కూల్లోని ప్రతి ఒక్క విద్యార్థి చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించడం జరిగిందని విస్డం సెంట్రల్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు మరియు అధ్యాపక బృందం తెలిపారు. పాఠశాలలో కేవలం చదివే కాదు పేదలకు అనాధలకు వృద్ధులకు సహాయం చేయడంలో కూడా మేము ముందున్నాము అని నిరూపిస్తున్న రైల్వే కోడూర్ విస్డం సెంట్రల్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు. ఇప్పటివరకు 600 కేజీల బియ్యం పాత బట్టలు అలాగే నగదు సేకరించి వారికి కావలసిన ప్లేట్లు మొగులు బకెట్లు, దుప్పట్లు అందజేయుటకు సిద్ధంగా ఉన్న విస్డం సెంట్రల్ స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ టి ప్రదీప్, ప్రిన్సిపాల్ ప్రియాంక ఇంచార్జ్ ముఖేష్ ,ఉంగరాల శివప్రకాష్ కు అందజేయడం జరిగినదని. బైసాని కారుణ్య శ్రీ ఆరవ తరగతి, బైసాని వకృత్ సాయి మూడవ తరగతి వారికి బియ్యము బట్టలు ఇవ్వడం జరిగినది.





# రైతుల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించండి



### సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి

**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలో పేరుకుపోయిన దీర్ఘకాలిక రైతుల భూముల సమస్యల పరిష్కారానికి తంబళ్లపల్లె రెవెన్యూ కార్యాలయంలో బుధవారం సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, తాసిల్దార్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో శ్రీకారం చుట్టారు. మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి ఆధ్వర్యంలో రైతుల సమక్షంలోనే బుధవారం తంబళ్లపల్లె తాసిల్దార్ కార్యాలయ ఆవరణంలో తాసిల్దార్ శ్రీనివాసులు రెవిన్యూ సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి పాల్గొని మండలంలోని రైతులు మండలంలో దీర్ఘకాలికంగా నిలిచిన భూ సమస్యలు, రీ సర్వేలో జరిగిన పొరపాట్లు, ఇంకా పలు రకాల భూ సమస్యలపై గ్రామ సభలోనే రైతులు, అధికారులతో విచారణలు నిర్వహించి అక్కడికక్కడే పరిష్కారానికి అధికారులను ఆదేశించారు. మండలంలో రెవెన్యూ సమస్యల పరిష్కార వేదిక కోసం 112 మంది రైతులు దరఖాస్తు చేసుకున్నారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు సబ్ కలెక్టర్ ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల సమస్యలపై అధికారి యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని కార్యాలయాల చుట్టూ తిప్పుకోరాదని నిర్దేశిత కాల పరిమితిలో పనులు జరగాలని సూచించారు. రైతులు సైతం అధికారులకు సహకరించి తమ సమస్యలు పరిష్కరించుకోవాలని హితవు పలికారు. అనంతరం 107 మంది రైతులకు జాయింట్ ఎల్ పి ఎం, పొజిషన్ సర్టిఫికెట్లు, మ్యుటేషన్ ట్రాన్సాక్షన్ కరక్షన్స్, లేట్ రిజిస్ట్రేషన్ బర్త్ డెత్ సర్టిఫికెట్లు, ఎకనామిక్ వీకర్ సెక్షన్ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. అదేవిధంగా ఆర్ ఓ ఆర్ అప్పీళ్లు పై విచారణ తో పాటు పరిష్కార మార్గాలకు మార్గం సుగమం చేశారు. తంబళ్లపల్లె మండలంలో దశాబ్దాలుగా పరిష్కారం కాని రెవెన్యూ సమస్యలు పరిష్కారం కావడంపై సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, తాసిల్దార్ శ్రీనివాసులు, రెవెన్యూ అధికారులను గ్రామసభలోని రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ నవీన్, రెవెన్యూ అధికారులు, వీఆర్వోలు, వీఆర్ఏలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జగన్మోహన్ రాజు చొరవ తోనే ఏకశిలా నగరం రూపు రేఖలు మారాలి

### ఒంటిమిట్ట తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి



**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్ :** ఆంధ్ర భద్రాద్రిగా విరాజిల్లుతున్న ఏకశిలా నగరం ఆంధ్ర తెలంగాణ విడిపోయిన తర్వాత ఏకశిలా నగరం ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయాన్ని ఆంధ్ర భద్రాద్రిగా గుర్తించారు. తెలుగుదేశం పార్టీ రాజంపేట నియోజకవర్గం ఇన్చార్జి శ్రీ జగన్మోహన్ రాజు ఆంధ్ర భద్రాద్రి అయినా ఏకశిలా నగరం ఒంటిమిట్టను దృష్టిలో పెట్టుకుని కోదండ రామాలయాన్ని అభివృద్ధి మార్గంలో నడిపించాలని ఒంటిమిట్ట తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అంతేకాకుండా తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగాజగన్మోహన్‌రాజు బాధ్యతలు తీసుకున్నప్పటినుంచి కుడమలూరు శ్రీరామ ఎత్తిపోతల పథకం పైప్‌లైన్‌గురించికూడా ఎంతో శ్రద్ధగా బాధ్యతలు ఊహించి ఆయన కర్తవ్యం నిర్వహించారుఒంటిమిట్టలో రోడ్ల సౌకర్యంకూడాఅంతంత మాత్రం గా ఉన్నాయి ఒంటిమిట్ట మెయిన్ రోడ్డు కూడాచాలాప్రమాదకరంగా మారింది శ్రీ కోదండరామ స్వామి దేవాలయం నుంచి చెంచు గారి పల్లి వరకు రోడ్డు వాహనాలకు ప్రమా దకరంగా మారింది గుంతలు ఎక్కువ కావడంతో యాక్సిడెంట్లు కూడా ఎక్కువయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి కాబట్టిరాజంపేట తెలు గుదేశం పార్టీ ఇంచార్జ్ జగన్మోహన్ రాజు ఆంధ్ర భద్రాద్రినిదృష్టిలోఉంచుకుని ఏకశిలా నగరంఒంటిమిట్టనుఅభివృద్ధి మార్గంలోనడిపిస్తారనిఆశిస్తున్నాను అన్నారు.

# మంత్రి నారా లోకేష్ సారధ్యంలో ఐటీ రంగం సరికొత్త పుంతలు



### – మిట్స్ చాన్సులర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి ప్రశంసలు

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ ఫౌండర్ మరియు చాన్సులర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,అమరావతిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో సమాచార సాంకేతిక పరిజ్ఞానం,ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్లు,రియల్ టైమ్ గవర్నెన్స్ మరియు మానవ వనరుల అభివృద్ధి మంత్రి నారా లోకేష్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా డాక్టర్ విజయ భాస్కర్ చౌదరి తమ యూనివర్సిటీలో అందిస్తున్న ఉన్నత విద్య,డిజిటల్ ఆవిష్కరణ మరియు అభివృద్ధి చెందుతున్న సాంకేతికతల రంగాలలో తమ యూనివర్సిటీ సాధించిన అంశాలు నాణ్యత విద్య, అధ్యాపకులు,మౌలిక సదుపాయాల గురుంచి ఆయనకు వివరించడం జరిగింది.మిట్స్ కళాశాల అటానమస్ స్థాయి నుంచి యూనివర్సిటీ స్థాయికి రావడం ఎంతో సంతోషంగా ఉందని ఈ సందర్భంగా డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరిని అభినందించారు.అనంతరం విజయభాస్కర్ చౌదరి మాట్లాడుతూ ఏపీలో ఐటీ రంగాన్ని మంత్రి నారా లోకేష్ సరికొత్త పుంతలు తొక్కిస్తున్నారని కొనియాడారు.అనేక పరిశ్రమలను తీసుకొచ్చి రాష్ట్ర అభివృద్ధిలో ఆయన క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారని ప్రశంసించారు.

# కురబల అభివృద్ధి,బలోపేతానికి ఐకమత్యంతో ముందుకు సాగుదాం

- కురబల ఆత్మీయ సమావేశంలో తీర్మానం
- నామినేటెడ్ పదవులకు ఎంపికైన వారికి ఘనసన్మానం



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** కురబల అభివృద్ధి,బలోపేతానికి ఐకమత్యంతో ముందు సాగు దామని కురబ సంఘం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లె రెడ్డి ప్రసాద్ పిలుపునిచ్చారు. బుధవారం మదనపల్లె పట్టణం రింగు రోడ్డు నందు గల శ్రీరామ కళ్యాణ మండపంలో కురబల ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఇందులో భాగంగా పట్టణంలో శ్రీశ్రీశ్రీ శ్రేష్ఠ కనకదాస విగ్రహం ఏర్పాటు చేయడం,కనకదాస భవన నిర్మాణం,వైకుంఠ రథం ఏర్పాటు చేయడం తదితర అంశాలపై చర్చించడం జరిగిందన్నారు. అదే విధంగా జాతి అభివృద్ధి,బలోపేతం చేయడం కోసం కురబ సంఘం డివిజన్ కమిటీలో మార్పులు,చేర్పులపై చర్చించి తీర్మానించారు.అనంతరం కురబ కులం నుండి ఇటీవల నామినేటెడ్ పదవులకు ఎంపికైన మడికయ్యలు శివాలయం చైర్మన్ కొప్పల వెంకట రమణ,డైరెక్టర్ చామంచుల మల్లిక, వెంకటేశ్వర స్వామి దేవాలయం మెంబర్ దుబ్బిగాళ్ళ భాస్కర్,కదిరి మల్లికా రాజ్ కుమార్లకు శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత కల్పించినందుకుఎమ్మెల్యేషాజహాన్‌బాషా,కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియ జేస్తున్నామ న్నారు.ఈ కార్యక్రమంలో వల్లిగట్ల వెంకట రమణ,డివి రమణ అడ్వకేట్,మాజీ కౌన్సిలర్లు కప్పల శ్రీరాములు, కప్పల వెంకటరమణ, నరసిం హులు సదాశివ, గుడే శ్రీనివాసులు,బండి రెడ్డెప్ప,మాజీ సర్పంచ్ శ్రీనివాసులు,లక్ష్మీపతి,తిమ్మ రాయుడు మరియు డివిజన్ పరిధిలోని కురబ సంఘం నాయకులు ,కురబ కులబాంధవులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి కురబ సంఘం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లె రెడ్డి ప్రసాద్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహిద్దాం



**వీరబల్లి మేజర్‌న్యూస్ :** స్వదేశీ వస్తువులను విస్తృతంగా ప్రోత్సహించడం ద్వారా భారత్ సాధన సాధ్యమని ప్రతి నాయకుడు ప్రతి కార్యకర్త స్వదేశీ వస్తువు వినియోగానికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని బిజెపి మండల అధ్యక్షుడు అనంత రాజు తెలిపారు. బుధవారం మండల పరిధిలోని బిజెపి కార్యాలయంలో అనంత రాజు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాజంపేట నియోజకవర్గ కన్వీనర్ రామా జగదీష్ స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వదేశీ వస్తువు వినియోగం ద్వారా దేశ ఆర్థిక పరిస్థితిని మరింత మెరుగుపరుచుకోవచ్చని స్వదేశీ పారిశ్రామిక రంగానికి అది మరింత ప్రోత్సాహకరంగా నిలుస్తుందన్నారు.మన ఊరు– మన జెండా కార్యక్రమం మరియు రాబోవు స్థానిక సంస్థల స్థితిగతులపై దిశా నిర్దేశం, తదుపరి పార్టీ సంస్థాగత నిర్మాణంలోభాగంగారాబోయేకార్యక్రమాలవివరాలు,ఆత్మనిర్భరభారత్ ఇంటింటా స్వదేశీ– ప్రతి ఇంట స్వదేశీ పేరుతో కార్యకర్తల ఇంటికెళ్ళి వారి సమస్యలుతెలుసుకొనివాటిపరిష్కారదిశగాపర్యటన చేయాలన్నారు. ఈ కార్య క్రమంలోఅన్నమయ్యజిల్లారాష్ట్రకార్యవర్గ సభ్యులు నరేంద్ర, రాచరాయుడు, సీనియర్ నాయకులుసుబ్బరాజు గోపాలరాజురాజంపేట పార్లమెంట్ ఐటీ సెల్ కో కన్వీనర్‌మహేష్‌రాజుపనింద్రరాజుమునీంద్రనాయుడుకార్యకర్తలు పాల్గొన్నారు.

# శివాలయంలో మారుమోగిన కార్తీక పౌర్ణమి పూజలు



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు స్థానిక శివాలయంలో వేకువ జాము నుండి శివాలయంలో శివనామ స్మరణ మారు మ్రోగినది అంతేకాకుండా భక్తులు ప్రత్యేకంగా స్త్రీలు వేకువ జామున శివుడిని దర్శించుకుని ఆ తరువాత కార్తీక పౌర్ణమి నీ పురస్కరించుకొని కార్తీక దీపం పెట్టడం జరిగినది .కార్తీకమాసంలో శివుడికి అతి పవిత్రమైన మాసం కార్తీక మాసం అందు వలన స్త్రీలు ప్రత్యేకంగా స్వామి వారిని దర్శించుకోవడం జరుగుతుందని ఆలయ అర్చకులు పవన్ కుమార్ శర్మ యోగీశ్వర శర్మ తెలపడం జరిగినది. కార్తీకదీపంఅనంతరంఅమ్మవార్లకుప్రత్యేకమైనఅలంకారంతో పూజలు చేయడం జరిగిందని వారు తెలిపారు. పూజానంతరం అల్పాహారం 1500 మందికి షేక్ షంషీద్ భాష వచ్చిన భక్తులకు ఏర్పాటు చేయడం జరిగినదని తెలిపారు.

# శ్రీ అశ్వత్థ లింగేశ్వర స్వామి దర్శించుకున్న ముక్కా వరలక్ష్మి

**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు మండలంలోని బుడుగుంట పల్లి గ్రామం నందు కార్తీక పౌర్ణమి శుభసందర్భంగా ఆలయ కమిటీ వారు, ప్రజలు ఆహ్వానం మేరకు శ్రీ రాగిశెట్టి శివాలయం అశ్వత్థ లింగేశ్వర స్వామిని దర్శించుకొని కుంకుమార్చన ప్రత్యేక పూజ కార్యక్రమానికి నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్ కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి హాజరై అనంతరం ఆలయ కమిటీ వారు ప్రజలు వరలక్ష్మిని సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు కూటమి నాయుకులు అభిమానులు భారీస్థాయిలో పాల్గొన్నారు.



# ఉక్కు మనిషికి ఘన నివాళి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ కు చెందిన మై భారత్ కడప ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా రాయచోటి లో యూనిటీ మార్చ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా, యువ జన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి వల్లనే ఈరోజు అఖండ భారతదేశం ఐకమత్యంగా ఉందని తెలిపారు. మహనీయుల జీవిత చరిత్ర ప్రతి ఒక్కరూ తెలుసుకొని స్ఫూర్తి పొందాలనిపిలుపునిచ్చారు.కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఎన్ రమేష్ నాయుడు మాట్లాడుతూ సర్దార్ పటేల్ అడుగుజాడల్లోనే ప్రస్తుత ప్రభుత్వం నడుస్తుందన్నారు. ఆయన స్ఫూర్తితోనే కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు భారతదేశాన్నీ ఐక్యం చేసిందని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి అన్నమయ్య జిల్లా అధ్యక్షులుసాయిలోకేష్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి మోడీ పిలుపుమేరకు ప్రతి జిల్లాలోని పాద యాత్రలు చేపడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా మంత్రి యువత చే ఐక్యత ప్రతిజ్ఞ చేయించారు.స్థానిక కొత్తపేట బాలికల ఉన్నత పాఠశాల ప్రాంగణంలో పాదయాత్రను మంత్రి ప్రారంభించారు. నగరంలోని నేతాజీ కూడలి వద్ద మానవహారం చేసి విద్యార్థులందరూ దేశ భక్తి నినాదాలనుచేశారు.ఈ కార్యక్రమానికి జిల్లా యువజనఅధికారి బి. ప్రదీప్ కుమార్, గణాంకాధికారి ఎం సి బాబు రెడ్డి, వాలంటీర్ల సెలక్షన్ కమిటీ సభ్యులు నరేంద్ర రాజు, గజపతిరాజు, సురేంద్ర రెడ్డి, స్పోర్ట్స్ ఆఫీసర్ చంద్ర శేఖర్, ప్రేమానందం, వేంకటేశ్వర్లు, బాలాజీ, కుమార్ తోపాటు సుమారు 800 మంది విద్యార్థులు పాల్గొన్నారు.




## అంగరంగ వైభవంగా కోదండ రామయ్య కళ్యాణం



**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్ :** ఒంటిమిట్ట ఆంధ్ర రాష్ట్రంలోనే రెండోవ అయోధ్యగా పేరుగాంచిన ఒంటిమిట్ట క్షేత్రంలో కార్తీక పౌర్ణమి ఉత్సవం రమణీయంగా సీతారాముల కళ్యాణం జరిగింది. యుగాల చరిత్రతో, పురాణ ప్రాసిస్త్యముతో వెలుగొల్లుతున్న అద్భుత వైష్ణవ పుణ్యక్షేత్రం ఒంటిమిట్ట కోదండ రామాలయం.కడప జిల్లాలోని ఒంటిమిట్ట ఏకశిలా నగరంగా వినతికి ఎక్కిన ఈ ప్రాంతంలో త్రేతాయుగంలో సీతారామ లక్ష్మణులు సంచరించినట్లు స్థల పురాణం తెలియజేస్తుంది. భక్తుల కొంగుబంగారముగా విరాజిల్లుతున్న ఒంటిమిట్ట క్షేత్రంలో తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతినెల పౌర్ణమి రోజు సీతారామచంద్ర స్వామి వారికి కల్యాణోత్సవాన్ని ఆగమోక్తముగా నిర్వహిస్తుంది. ఉదయం సుగుణాల రామయ్యను, చక్కని సీతమ్మను వర్ణ సుభిత పుష్ప సౌగంధ మాలలు, పట్టు బిలాంపలాలు, పసిడి ఆభరణాల శోభతో కళ్యాణ వేదికపై ఆశీర్వచనం చేశారు. అనంతరం అర్చకులు ఆగమ కైంకర్యాలతో పూజించి వేదొక్తముగా కళ్యాణ మహొత్సవాన్ని నిర్వహించారు. సీతారాముల కళ్యాణ మహొత్సవాన్ని భక్తులు పారవ్యముతో తిలకించారు . కళ్యాణం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు టిటిడి అధికారులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఉన్నతాధికారులు, భారీగా భక్తులు పాల్గొన్నారు.

## 11న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శాంతియుత నిరసన ర్యాలీ

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటు రంగం చేతుల్లోకి అప్పగించాలనే కూటమి ప్రభుత్వ నిర్ణయాన్ని ఖండిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఈ నెల 11న రాయచోటిలో శాంతియుత నిరసనర్యాలీచేపట్టనున్నట్లు పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. 11వ తేదీ మంగళవారం ఉదయం9గంటలకు రాయచోటి పట్టణం చెన్నము క్రపల్లె రింగ్ రోడ్డు నుంచి ఆర్‌డిఓ కార్యాలయం వరకు శాంతియుత ర్యాలీ చేపట్టి, తదనంతరం ఆర్‌డీఓకు వినతిపత్రం సమర్పించడంజరుగుతుందనితెలిపారు.ఈ కార్యక్రమంలో అన్ని వర్గాలు ప్రజలు, వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలు, నాయకులు, అనుబంధ విభాగాలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని శ్రీకాంత్ రెడ్డి కోరారు.




## గ్రేస్ రవి వివోసి షోరూంను ప్రారంభించిన ముక్కా రూపానంద రెడ్డి,ఎమ్మెల్యే అరవ శ్రీధర్



**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణానికి చెందిన మన్నరు రవి శంకర్, వర్ష ఆహ్వానం మేరకు స్థానిక పట్టణంలో గ్రేస్ రవి వివోసి షోరూంను రిబ్బన్ కట్ చేసిన నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇన్‌చార్జి కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ఆయన సతీమణి ముక్కా వరలక్ష్మి, ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ లు ప్రారంభించారు. ముక్కా రూపానంద రెడ్డి , అరవ శ్రీధర్ మాట్లాడుతూ స్వయం ఉపాధి వనరులను సృష్టిస్తూ యువత ముందుకు పోవడం రైల్వేకోడూరు అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో కూటమి నాయుకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రబీ సీజన్ పంటల యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కార్యక్రమం



**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** పుల్లంపేట మండలం, కొత్తపేట దళవాయ్యపల్లి మరియు దండ్లోపల్లి గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్ మాట్లాడుతూ రబీ సీజన్ పంటల యాజమాన్య పద్ధతులపై రైతులకు విస్తృత అవగాహన కల్పించారు రైతులను రబీ సీజన్లో మినుములు మరియు నువ్వులు పంటలను పండించాలని కోరారు.పంట మార్పిడి పద్ధతి ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని. మండలంలోని రైతు సేవా కేంద్రంలో యూరియా, డిఏపి ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలియజేయడం జరిగింది.కావలసిన రైతులు ఆధార్ కార్డు మరియు పాస్ బుక్ వివరాలు సమర్పించి ఎరువులను తీసుకోవచ్చు తెలిపారు ప్రకృతి వ్యవసాయ సహాయకుడు మస్తాన్ మాట్లాడుతూమహిళా సంఘ సభ్యులు మరియు అన్ని రైతులు తమ ఇంటి ఆవరణలోనే పెరటి తోటలు సృష్టించుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు ప్రతి రైతు 'పలు పంటలు విధానం' (క్రాప్ డైవర్సిఫికేషన్)ను అనుసరించడం ద్వారా అధిక ఆదాయం సంపాదించవచ్చు మరియు భూమిని సారవంతం చేసుకోవచ్చని తెలిపారు.రైతులు ఘన జీవామృతం, ద్రవ జీవామృతం మరియు నీమాస్త్రం వంటి సేంద్రియ ఎరువులనుఉపయోగించడంద్వారా పంటల దిగుబడినిగణనీయంగాపెంచుకోవచ్చని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ శాఖ సిబ్బంది స్థానిక రైతులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుల సమస్యలపై మంత్రి దృష్టికి నోబుల్ టీచర్స్ అసోసియేషన్ వినతిపత్రం

**కేవి పల్లి మేజర్ న్యూస్ :** చిన్నమండెం మండలానికి చెందిన రాష్ట్ర మంత్రి మండిపల్లిరాంప్రసాద్‌రెడ్డినినోబుల్‌టీచర్స్‌అసోసియేషన్ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రిని గజమాలతో సన్మానించి, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై వినతి పత్రం సమర్పించారు.నాయకులుమంత్రి దృష్టికి పాఠశాలలలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ, పిఎఫ్ సమస్యలు, టెట్ అర్హత, పాత డీఎస్సీ అభ్యర్థుల సమస్యలు వంటి అంశాలనుతీసుకువచ్చారు.ఉపాధ్యాయులసంక్షేమంకోసం ప్రభుత్వం చురుకైన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసరాజు, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు పి.వి. రమణ, ప్రధాన కార్యదర్శి ప్రసాద్, డి.సి.ఈ.బి కార్యదర్శి తాడిపర్తి గంగాధర్, హెచ్.ఎం అసోసియేషన్ జిల్లా ఆర్థిక కార్యదర్శి వై.వి. రమణ పాల్గొన్నారు.



## సాకిరేవు శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామివారిని దర్శించుకున్న బత్యాల

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** పవిత్ర కార్తీక మాసంలో బుధవారం కార్తిక పౌర్ణమినాడురైల్వేకోడూరుమండలం వెంకటరెడ్డి పల్లి పంచాయతీ సాకిరేవు కోన చెరువు కట్టపై వెలసి ఉన్న శ్రీ భ్రమరాంభ సమేత మల్లికార్జున స్వామివారి దేవాలయానికి స్థానికుల ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయుడు విచ్చేసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముందుగా చెరువు కట్టపై ఉన్న శ్రీ ఆంజనేయ స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అక్కడికి విచ్చేసిన



చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు బత్యాల సాకిరేవు కోన చెరువులో జలకళ వెళ్లే దారిలో భక్తులు విలవిల అన్నట్టుగా ఉంది రోడ్డు పరిస్థితి, సాకిరేవు కోన చెరువులో వచ్చే వర్షపు నీళ్లు నిలబడడానికి సుమారు నాలుగు కోట్లు ఖర్చు చేసి కృషి చేశారని అందువల్లే చెరువు చూడటానికి నిండు కుండలా ఉందని, అదేవిధంగా స్వామివారిని దర్శించుకోవడానికి ఇక్కడి వరకు రావాలంటే రోడ్డు సరిగా లేక అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, ఆ స్వామివారి ఆశీస్సులతో ఈ రోడ్డున కూడా పూర్తిచేసేలాచూడాలనిబత్యాల చెంగల్ రాయులుని భక్తులు కోరారు. దానికి ఆయన వెంటనే స్పందించి పై సంబంధిత అధికారులు దృష్టికి తీసుకువెళ్లి ఈరోజు సమస్య పరిష్కరించేలా కృషి చేస్తాను హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి భూమి పూజ

## ఎమ్మెల్యే అరవ శ్రీధర్, కూడా చైర్మన్ ముక్కారూపానంద రెడ్డి



**చిట్వేలి, మేజర్ న్యూస్ :** 42 లక్షల రూపాయల వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిమెంట్ రోడ్డు రహదారి నిర్మాణానికి బుధవారం ,భూమి పూజ కార్యక్రమం, పంచాయతీరాజ్ అధికారుల రూ చిట్వేల్ పట్టణంలోని సింగనమల వీధి నుండి గాజుల వీధి జంక్షన్ వరకు రూ. 42 లక్షల రూపాయల వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిమెంట్ రోడ్డు రహదారి నిర్మాణానికి గురువారం రైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్ కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి, ,ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్, ముక్కా సాయి వికాస్ రెడ్డి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా లిముక్కా రూపానంద రెడ్డి , ఎమ్మెల్యే అరవ శ్రీధర్ , మాట్లాడుతూ " మేము మాటలతో కాదు, చేతలతో చూపించే నాయకత్వం అందిస్తున్నాం. రాబోయే రోజుల్లో అన్ని పల్లెల్లో మట్టి రోడ్లకు బదులుగా సిమెంట్ రోడ్లు నిర్మించబడతాయి. ప్రజల సౌకర్యం కోసం అభివృద్ధికార్యక్రమాలునిరంతరంగా కొనసాగుతాయి"అనితెలిపారు. చిట్వేల్పట్టణాన్ని ఒక మోడల్ టౌన్గాతీర్చిదిద్దడంతమలక్ష్యమని, ప్రజల ఆశీస్సులతో ప్రతి గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గుత్తి నరసింహ, పాటూరు శ్రీనివాసులురెడ్డి ,స్థానిక ప్రజాప్రతి నిధులు, ఎన్డీఏ కూటమి నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



# కర్ణాటక డిప్యూటీ సీఎంని కలిసిన యువనేత ప్రవీణ్ రాయల్



**మదనపల్లె రూరల్,మేజర్న్యూస్ :** కర్ణాటక ఉపముఖ్య మంత్రి డీకే శివ కుమార్ ని అన్నమయ్య జిల్లా,మదనపల్లె పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువనాయకులు ప్రవీణ్ రాయల్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ రాయల్ మాట్లాడుతూ బెంగ ళూరులోజరిగిన ఓ కార్యక్రమంలో కర్ణాటక ఉపముఖ్య మంత్రిని కలుసు కోవడం ఆనందంగా ఉందన్నారు. కర్ణాటక రాజకీయాలలో డీకే శివ కుమార్ క్రియాశీలకంగా వ్యవహ రిస్తున్నారన్నారు. కర్ణాటకరాష్ట్ర అభివృద్ధికిఆయన విశేషకృషి చేస్తున్నారనికొనియాడారు. బెంగళూరునగరాన్ని ప్రపంచ పటంలో నిలిపిన ఘనత ఆయనకే దక్కుతుం దన్నారు. రాజ కీయాలలో యువతకి ఆయన రోల్ మోడల్ అన్నారు. ఏపీలో ఐటీ శాఖమంత్రినారాలోకేష్బాబుసమర్థవంతంగా పనిచేస్తు న్నారని,కర్ణాటకతరహాలో ఏపీలోఐటీరంగాన్నిఅభివృద్ధి పథ ంలో నడిపిస్తున్నారనిప్రశంసించారు. సరిహద్దు రాష్ట్రాలైనఏపీ, కర్ణాటకఅద్వితీయమైనఅభివృద్ధిసాధించాలని ఆకాంక్షించారు.

# శాస్త్రీయ వైఖరులను పెంపొందించే శక్తివంతమైన సాధనమే సైన్స్ నాటకం

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** విద్యార్థులలో శాస్త్రీయ వైఖరులు, నైపుణ్యాలను పెంపొందించడానికి సైన్స్ డ్రామా ఉపయోగపడు తుందని డైట్ ఇన్చార్జ్ ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి అన్నారు. రాయచోటి పట్టణంలోని డైట్ కళాశాల నందు బుధవారం జిల్లాస్థాయి సైన్స్ డ్రామా పోటీలు జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డైట్ ఇన్చార్జ్ ప్రిన్సిపల్నరసింహారెడ్డి మాట్లాడుతూ విశ్వేశ్వరయ్య ఇండస్ట్రియల్ మరియు టెక్నాలజికల్ మ్యూజియం వారి సౌజన్యంతో ఆంధ్ర ప్రదేశ్ పాఠశాల విద్యాశాఖ సూచనల మేరకు సౌత్ ఇండియా సైన్స్ డ్రామాపోటీలలోభాగంగాజిల్లాస్థాయి సైన్స్ డ్రామా పోటీలు నిర్వహించబడ్డాయన్నారు. శాస్త్రీయ



భావనలను దృశ్యమానం చేయడానికి మరియు అర్థం చేసుకోవడానికి శాస్త్రీయ నాటకం సహాయ పడుతుందని అన్నారు. విద్యార్థులు శాస్త్రీయ సమస్యల గురించి సృజనాత్మకంగా మరియు విమర్శనాత్మకంగా ఆలోచించడానికి ప్రోత్సహిస్తుందని అన్నారు. విద్యార్థులను నిమగ్నం చేయడానికి మరియు సైన్స్లో అభ్యాసాన్ని ప్రోత్సహించడానికి సైన్స్ డ్రామా ఒక శక్తివంతమైన సాధనం అని అన్నారు. జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి సైన్స్ డ్రామా పోటీలలో పాల్గొన్నారని అన్నారు. రాయచోటి మండలం కే రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు లక్ష్మీ ప్రసన్న, దీక్షిత, ప్రవళిక, అలేఖ్య, మేఘన, స్పందన బృందం డిజిటల్ అవేర్ నెస్ తో సైబర్ క్రైమ్ నుండి రక్షణ అను నాటకాన్ని ప్రదర్శించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని తెలిపారు. వీరు ఈనెల 8వ తేదీన గుంటూరులోని నాగార్జున విశ్వవిద్యాలయంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనాలని అన్నారు. విజేతలకు మేమెంటో, ప్రశంసా పత్రాలు, బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి, డైట్ అధ్యాపకులు శివ భాస్కర్, శ్రీనివాసులు, జన విజ్ఞాన వేదిక జిల్లా గౌరవాధ్యక్షులు ప్రకాష్ రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కళాత్మక ప్రతిభతో మెరిసిన గైడ్ కెప్టెన్లు

- బోధనోపకరణాలు, అలంకరణ సామాగ్రి తయారీలో వెల్లివిరిసిన గైడ్ కెప్టెన్ల సృజనాత్మకత
- జిల్లా కార్యదర్శి మడితాటి నరసింహారెడ్డి వెల్లడి



**రాయచోటి ప్రతినిధి, మేజర్న్యూస్:** పని అనుభవాన్ని ఆధారంగా చేసుకుని అత్యంత సృజనాత్మకంగా గైడ్ కెప్టెన్లు రూపొందించిన బోధనోపకరణాలు, కళాత్మక వస్తువులు, అలంకరణ సామాగ్రి అబ్బురపరిచేవిగా ఉన్నాయని స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి మడితాటి నరసింహారెడ్డి అన్నారు. రాయచోటిలోని డైట్ నందు బేసిక్ గైడ్ కెప్టెన్లకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం వారి చేతుల్లో రూపు దిద్దుకున్న వివిధ రకాల బోధనోపకరణాలు, అలంకరణ సామగ్రిని ప్రదర్శించారు. ఈ సందర్భంగా మడితాటి నరసింహారెడ్డి మాట్లాడుతూ గైడ్ కెప్టెన్లు తమ పని అనుభవాన్ని కళాత్మక విద్యతో మిళితం చేసి రూపొందించిన ఈ వస్తువులు స్కౌట్ పాఠ్యాంశాలను బోధించుటలో కొత్తదనాన్ని తీసుకురావడమే కాకుండా, కఠినమైన పాఠ్యాంశాలను సులభంగా అర్థం చేసుకునేలా చేయడంలో కీలకపాత్ర పోషిస్తాయన్నారు. స్కౌట్ విద్యార్థుల్లో పరిశీలనా శక్తి, స్వీయఆత్మవిశ్వాసం, బృందభావన పెంపొందించడానికి ఈ విధమైన సృజనాత్మక ఆలోచనలు దోహద పడతాయన్నారు. స్కౌట్ విద్యార్థుల్లో పాఠాల పట్ల ఆసక్తి కలిగించేందుకు, బోధనను జీవితాంతం గుర్తుండేలచేసేందుకు గైడ్ కెప్టెన్లు సృజనాత్మకతతో కూడిన పద్ధతులను ఉపయోగించడం అభినందనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో లీడర్ ఆఫ్ ది కోర్స్ డాక్టర్ కస్తూరి సుధాకర్, అడ్వాన్స్ గైడ్ కెప్టెన్లు సుజాత, జిల్లాలోని 55 మంది బేసిక్ గైడ్ కెప్టన్లు పాల్గొన్నారు.

# 15 లక్షలు వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు

## యూనిట్ ఇన్చార్జి పోలిశెట్టి సురేంద్ర



**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణంలోని ఎస్ కే డి నగర్ చిత్తూరు రోడ్డు మార్గం నుండి ఆర్టీసీ నల్లగుట్టతో పాటు సంత గేటు వరకు 15 లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించినట్లు యూనిట్ ఇన్చార్జ్ పోలిశెట్టి సురేంద్ర అలియాస్ (సాపల సూరి) తెలిపారు. బుధవారం ఉదయం ప్రత్యేక పూజలు చేసి సిసిరోడ్డు నిర్మాణం పనులు చేపట్టారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణం, కాలనీలలో సిసి రోడ్లు, త్రాగునీటి సమస్య, విద్యుత్ సమస్యలతోపాటు మౌలిక సదుపాయాలు సమకూర్చాలన్న లక్ష్యంతో పనులు ప్రారంభించినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారుల్లోకి వచ్చిన తర్వాత అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందని ఈ మేరకు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు కావడంతో పనులు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవి రెడ్డి రమణారెడ్డి, శ్రీనాథ్ క్రాంతి రమాదేవి చంద్రకళ చంద్రమ్మ కూటమి నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# షిరిడి సాయి ఆలయంలో ఘనంగా కార్తీక పౌర్ణమి పూజలు



**రాయచోటి ప్రతినిధి, మేజర్న్యూస్ :** రాయచోటి పట్టణంలోని ఎస్.ఎన్. కాలనీలో ఉన్న షిరిడి సాయి ఆలయంలో బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తిశ్రద్ధలతో ఘనంగా పూజలు నిర్వపి ించారు. వేకువజామునుంచే మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి సాయిబాబా దివ్య దర్శనం కోసం క్యూలు కట్టారు. సాయిబాబా ఆలయ ప్రాంగణం మొత్తం భక్తులతో నిండిపోగా ఓం సాయిరామ్ నినాదాలతో పరిసరాలు మార్మోగాయి. ఉదయాన్నే ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హారతులు నిర్వహించారు. సత్య నారాయణ స్వామి వ్రతం భక్తిపూర్వకంగా నిర్వహించబడింది. సాయంత్రం నుండీ కార్తీక దీపోత్సవం ఎంతో వైభవంగా జరిగింది. భక్తులు వందలాది దీపాలను వెలిగించి సాయి మూర్తి చుట్టూ ప్రదక్షిణలు చేశారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు ప్రసాద వితరణ చేసి, ఈ పవిత్ర సందర్భంలో సాయి బాబా ఆశీస్సులు అందాలనికోరారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం కార్తీక దీపపు వెలుగులతో మెరిసి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# కార్తీక పౌర్ణమి ప్రత్యేక పూజకు మంత్రి సతీమణి



**తంబళ్లపల్లె, మేజర్న్యూస్ :** తంబళ్లపల్లె సమీపంలోని మల్లయ్య కొండ శివాలయంలో జరిగిన కార్తీక పౌర్ణమి ప్రత్యేక పూజకు రాష్ట్ర మంత్రి రాంప్రసాద్ రెడ్డి సతీమణి హరిత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమెకు ఆలయ ఈఓ మునిరాజ, మండల టిడిపి అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, సిద్ధమ్మ, ఉత్తమ రెడ్డి, టి.డి.పి నాయకులు సాంప్రదాయబద్ధంగా సన్మానించి ఘనస్వాగతం పలికారు. హరితమ్మ మహాశివునికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, ధూప దీప నైవేద్యాలు, కర్పూర హారతులు సమర్పించి ఆలయ ప్రాంగణంలో మహిళలతో కలిసి నిరాడంబరంగా కార్తీక పౌర్ణమి నోమును భక్తిశ్రద్ధలతో నోచుకున్నారు. అనంతరం గౌరీ మాత ఆలయం, వీరన్న గెవి, స్వామి వారి పుష్కరిణి, నిచ్చెన కొండ, భగీరథి, వెలుగు మల్లమ్మ ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మల్లయ్య కొండ మరింత అభివృద్ధి చెంది రాష్ట్ర ప్రజలు ఆ మహాశివుని ఆశీస్సులతో సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించినట్లు ఆమె తెలిపారు. ఆమె వెంట ఎస్సై ఉమా మహేశ్వర్ రెడ్డి, ఆలయ రికార్డ్ అసిస్టెంట్ కొండకిట్ట, ఆనంద నాయుడు, టిడిపి నాయకులు, మహిళలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణ



**పీలేరు మేజర్‌న్యూస్ :** కార్తీక వన సమారాధన కార్యక్రమం లో భాగంగా బుధవారం రేంజ్ అటవీ క్షేత్రాధికారి శ్రీ జయప్రసాద్ రావు ఆదేశాల మేరకు, పీలేరు మండలం, తలపుల గ్రామ సమీపంలోని శ్రీ మద్దుండాల మల్లేశ్వర స్వామి గుడి ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహిఁచబడింది. ఈ సందర్భంగా గుడి కమిటీ సభ్యులు మాట్లాడుతూ, గుడి ఆవరణములో ప్లాస్టిక్ వస్తువులు వేయకూడదని వాటి వాడకం తగ్గించాలని, గుడి ఆవరణం పరిశుభ్రముగా ఉంచాలని , పర్యావరణ కాలుష్యం రోజురోజుకు పెరుగుతూ, దాని ప్రభావం వలన అతివృష్టి-అనావృష్టి వంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని తెలిపారు. ఈ పరిస్థితులు దేశ ప్రజలజీవన విధానాలపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం గుడి, బడి ఆవరణములలో అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి మొక్కలు నాటే కార్యక్రమాలను తరచుగా నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆలయ కమిటి సభ్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో అమరనాధ రెడ్డి, హరి బాబు నాయుడు, వెంకట రమణ, వెంకటయ్య నాయుడు, చెంగలరాయులు నాయకులు, లింగమ్మ విఎస్ఎస్ చైర్మన్, గుడి కమిటీ సభ్యులు, ఎస్ఐ లోకేష్, పీలేరు రేంజ్, తలపులబీటుఅధికారి శ్రీనివాసన్ బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

## అనారోగ్యంతో వైసిపి కార్యకర్త మృతి

### అంత్యక్రియలకు హాజరైన ఎమ్మెల్యే



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలోని పెద్దతిప్పసముద్రం మండలం టి.సదుంలో శ్రీకృష్ణ యాదవ్ మృతిచెందారు.బుధవారం టి.సదుంలో ఆయన అంత్యక్రియలు జరిగాయి.ఈ అంత్యక్రియలకు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి హాజరై శ్రీకృష్ణ యాదవ్ భౌతిక కాయానికి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి బలోపేతానికి శ్రీ కృష్ణ యాదవ్ విశేషమైన సేవలు అందించారని,ఆయన మృతి పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మహమ్మద్, ఎంపీటీసీలు, వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మైనర్ బాలిక ప్రసవం

### పీలేరు ప్రాంతంలో కలకలం సుండుపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఘటన

**కె.వి.పల్లి మేజర్‌న్యూస్ :** కె.వి.పల్లి మండలం మదిపట్ల వాండ్లపల్లి పంచాయతీకి చెందిన కాశీబీడు హరిజనవాడ నివాసి బెజవాడ సుబ్బమ్మ మనమరాలు, మైనర్ బాలిక అమృతపురి మౌనిక (17) సోమవారం రాత్రి సుండుపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మగబిడ్డకు జన్మనిచ్చిన సంఘటన కలకలం రేపింది.మౌనిక పీలేరు శ్రీ చైతన్య జూనియర్ కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతూ ఉండగా, ప్రైవేట్ పాఠశాల వాహన డ్రైవర్ మల్లారపు హరీష్‌తో పరిచయం ఏర్పడి ప్రేమలో పడి గర్భం దాల్చినట్లు సమాచారం. ఈ విషయం తెలిసిన తర్వాత కాలేజీ మానేసి మూడు నెలలుగా బంధువుల వద్ద ఉన్న ఆమె, నిన్న రాత్రి కడుపు నొప్పి కారణంగా సుండుపల్లి ఆసుపత్రికి తరలించగా, కొద్దిసేపట్లోనే బిడ్డకు జన్మనిచ్చినట్లు వైద్యులు తెలిపారుఈ ఘటనతో ఇరుకుటుంబాల మధ్య ఉద్రిక్తత నెలకొంది. కె.వి.పల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.

# నమ్మి మోసపోయాం న్యాయం చేయండి



**పీలేరు మేజర్ న్యూస్ :** మాయమాటలకు నమ్మి మోసపోయామని న్యాయం చేయాలని జర్నలిస్ట్ కాలనీలో ఇల్లు నిర్మించుకున్న బాధితులు తహశీల్దార్ శివకుమార్‌కు బుధవారం అర్జీ సమర్పించుకున్నారు.పీలేరు పట్టణంలో మాకు ఇంటి స్థలం, నివాసం లేకపోవడంతో పట్టణంలో ఉండి పిల్లల్నిచదివించుకునిప్రయోజకుల్ని చేసుకోవడానికి ఇంటి స్థలం కోసం కావాలని వెతుకుతున్న సమయంలో పట్టణంలోని బోడుమల్లు వారి పల్లికి చెందిన సర్వే నెంబర్ 652/ 10,లో నిర్మాణ దశలో ఉన్న గుణాతాలు, ఇండ్లు అమ్మకానికి ఉన్న దశలో మేమందరము కొనడం జరిగింది. ఇందులో చాలావరకు సాక్షి పేపర్ కు చెందిన విలేకరి అమ్మడం, మధ్యవర్తిత్వం వహించి తీసి ఇవ్వడంలో ప్రధాన పాత్ర ఉందని, దాంతోపాటు స్థలం చదును చేయడానికి మా దగ్గర డబ్బులు తీసుకోవడం జరిగింది. వీటన్నిటిలో మధ్యవర్తిత్వం వహించికొని ఇవ్వడం జరిగింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి హయాంలో కొంతమందికి పట్టాలు ఇవ్వడం జరిగింది. ఇదే విలేకరి కిరణ్ కుమార్ రెడ్డి ఇచ్చిన పట్టాలు తీసుకున్న వాళ్ళు వచ్చి అడిగిన వాళ్ల మీద దౌర్జన్యం చేసి వాళ్లకు కాదని వారికి కావలసిన వారికి ఇవ్వడం జరిగింది. ఈ క్రమంలో వైసిపి ప్రభుత్వం ఉండడంతో అతను ఇంటి స్థలాలు అమ్మడం, కొని ఇవ్వడం తోపాటు పట్టాలు, పొజిషన్ సర్టిఫికెట్ లు కూడా తీసిస్తానని నమ్మబలికారు. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం తర్వాత అసలు పట్టాదారులు ఎవరైతే ఉన్నారో వాళ్ల స్థలాల కోసం ప్రయత్నించడంలో విలేకరి ఆక్రమణ ఉన్న స్థలాలు మా స్థలాలు మాకు కావాలని ప్రయత్నించడంతో గొడవ జరగడంతో అతని భార్య చేత ఎమ్మెల్యే పిఏ సత్య నారాయణపై అసత్య ఆరోపణలు చేసి అన్నమయ్య జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేయడం జరిగింది. దాంతో రెవెన్యూ సిబ్బందితో అన్ని కోణాల్లో సర్వేలు చేసి విచారణ చేపట్టడంతో ఓ ప్రైవేటు అగ్రికల్చర్ ల్యాండ్ సర్వే నెంబరు సృష్టించి ప్రభుత్వ భూమికి పీలేరు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో జిస్ట్రేషన్ కూడా చేయించి వివాదం సృష్టించారని తహశీల్దార్ కు విన్నవించుకున్నారు. వీటన్నిటికీ కారణం విలేకరిఅంటూరెవెన్యూ సిబ్బందితో తేటతెల్లమైంది. అప్పుడు సాక్షి పేపర్ విలేకరి ని నమ్మి ఇంటికి కావలసిన జాగా మేమందరము కొనుక్కుని డబ్బులు ఇచ్చి ఇండ్లు నిర్మించు కున్నాము. అందులో కాపురం కూడా ఉన్నాము. జర్నలిస్టు కాలనీకి సంబంధించిన ఇండ్ల స్థలాల కోసం శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పిఎ సత్యనారాయణ ఏనాడు ఇక్కడికి రాలేదని ఈ ఇండ్లు స్థలాలకు ఆయనకు ఎలాంటి సంబంధం లేదు అని తెలియజేస్తున్నాము. ఈ క్రమంలో జర్నలిస్టుకాలనీ లో సర్వే చేపట్టి, జర్నలిస్ట్ కానీ వాళ్లకు కాలనీలో అక్రమ నిర్మాణం చేపట్టారని, ఇంటి స్థలాలు ఎలా వచ్చాయంటూ సర్వే చేసి నిర్మించిన ఇండ్లకు మార్కు వేయడం జరిగింది. ఇందులో మా తరపున ఎలాంటి తప్పులు లేవు ఆయన విక్రస్తే మేము కొనుక్కున్నాము. చెన్నారెడ్డి కాలనీ కు చెందిన సాక్షి పేపర్ విలేకరి అధికార అహంకారంతో ప్రభుత్వ భూమి పై పెత్తనం చెలాయించి ఇతర అగ్రికల్చర్ ల్యాండ్ సర్వే నెంబర్లు సృష్టించి వీటన్నిటికీ ప్రధాని కారకుడయ్యాడు. జర్నలిస్ట్ కాలనీ పై పూర్తిగా విచారణ చేపట్టి సాక్షి పేపర్ విలేఖరి పై గట్టి చర్యలు తీసుకుని ఈ విషయాన్ని పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికి దృష్టికి తీసుకువెళ్లి మేము కొన్న ఇంటి స్థలాలకు ఎలాంటి ఇబ్బందిలేకుండా బాధితులకు న్యాయం చేయాలని కోరుతున్నామని తహశీల్దార్ శివ కుమార్ ఎదుట తమ గోడు వినిపించుకున్నారు.

తహశీల్దార్ శివ కుమార్ వివరణ : అర్జీ తీసుకున్న తహశీల్దార్ మీకు ఇంటి స్థలాలు ఎవరిచ్చారు, ఎలా వచ్చాయి అంటూ విచారణ చేపట్టారు.ప్రభుత్వ భూములు ఎవరు కొనడానికి అమ్మడానికి వీలు లేదని అన్నారు. ప్రభుత్వ భూములు అమ్మినా కొన్న చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ భూములు ఆక్రమించుకొని బినామీ పేర్లతో విక్రయించిన వారి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమగ్ర విచారణ చేపట్టి గట్టి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# కొలువుదీరిన అయ్యప్పస్వామి ఆలయ నూతన కార్యవర్గం

### - అధ్యక్షుడిగా బండి సుబ్బరాము ఏకగ్రీవ ఎన్నిక - కార్యదర్శి,కోశాధికారిగా బొమ్మిశెట్టి నరసింహులు,పురం సురేంద్ర బాబు





**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లి పట్టణం ,నీరుగట్టువారి పల్లెలో వెలసిన అయ్యప్ప స్వామి ఆలయ నూతన కార్యవర్గం కొలువుదీరింది. అధ్యక్షుడిగా బండి సుబ్బరాము,కార్యదర్శిగా బొమ్మిశెట్టి నరసింహులు,కోశాధికారిగా పురం సురేంద్ర బాబులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అదేవిధంగా గౌరవాధ్యక్షులుగా మబ్బులేటి వెంకటయ్య,గౌరవ ఉపాధ్యక్షులుగా నార్నవరం రామకృష్ణ మరియు కార్యవర్గ సభ్యులుగా సహదేవ,రెడ్డి శేఖర్,దొండ్ల శ్రీనివాసులు,టేకులపాలెం శ్రీను,కె.రెడ్డి శేఖర్,కె.కుమార్ రెడ్డి,ఆర్.రెడ్డి ప్రసాద్,ముత్యాల సుబ్రహ్మణ్యం స్వామి,అనమల మల్లికార్జునలను ఎన్నుకున్నారు.బుధవారం ఆలయ ప్రాంగణంలో నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం అట్టహాసంగా జరిగింది.ఈ సందర్భంగా నూతన అధ్యక్ష,కార్యదర్శి,కోశాధికారులు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి సేవచేసే భాగ్యం లభించడం ఆనందంగా ఉం దన్నారు.ఆలయ అభివృద్ధికి నిస్వార్థమైన సేవలు అందిస్తామని,అయ్యప్ప మాలదారులకు, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని వారు స్పష్టం చేశారు.అయ్యప్ప స్వామి కృపాకటాక్షాలతో ఆలయ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తామని వెల్లడించారు.తమకుఈ అవకాశం కల్పించిన పెద్దలకి, సహకరించినప్రతిఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పురాణం చంద్రశేఖర్,రామిశెట్టి రత్నమయ్య,బండి పవన్ కుమార్,రామిశెట్టి నీలకంఠ,ఉప్పు రామ చంద్ర,రామిశెట్టి కృష్ణ (కమలామ్రి),గుండ్లపల్లి లక్ష్మీనారాయణ,మోడెంనాగరాజు,కౌన్సిలర్ ఎం.వి. రమణ,ఉప్పుశ్రీనివాసులు,బండిమనోజ్ కుమార్, రామిశెట్టి రెడ్డి కేశవ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక - విచ్చేసిన అన్నమయ్య జిల్లా జెసి

### ప్రజల ఫిర్యాదులు స్వీకరించిన అధికారులు- తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచనలు




**కేవిపల్లి మేజర్‌న్యూస్ :** మండల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా వినిపించి పరిష్కరించేందుకు కె.వి. పల్లి మండల ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్ర, ఆర్‌డీవో శ్రీనివాసులు, తహసీల్దార్ బి. నరేంద్ర కుమార్, ఎంపీడీవో సుధాకర్ తదితర అధికారులు హాజరయ్యారు. ప్రజలు రెవెన్యూ, పంచాయతీరాజ్, విద్యుత్, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి, ఆరోగ్య తదితర శాఖలకు సంబంధించిన తమ సమస్యలను అధికారులకు నేరుగా వినిపించారు. అధికారుల లోనే పలు సమస్యలకు పరిష్కారాలు సూచించగా, కొన్ని అంశాలపై సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని త్వరితగతిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా జెసి ఆదర్శ రాజేంద్ర మాట్లాడుతూ, "ప్రజల అభ్యర్థనలకు తక్షణ స్పందనతో పరిష్కారం అందించటం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ప్రతి శాఖ ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలి" అని సూచించారు.మండల ప్రజలు ఈ కార్యక్రమం ద్వారా తమ సమస్యలు నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లే అవకాశం కలిగినందుకు సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండలంలోనివివిధగ్రామాల ప్రజలు, సచివాలయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# ఆదిత్యలో దృష్టి ఆసుపత్రి సహకారంతో కంటి వైద్యశిబిరం

– డాక్టర్ ఎన్.వంశీధర్ రెడ్డి బృందంచే కంటి పరీక్షలు




**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** పుంగనూరు రోడ్డులోని ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో డాక్టర్ అగర్వాల్ దృష్టి హాస్పిటల్,మదనపల్లె సహకారంతో బుధవారం ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ ఎన్.వంశీదర్ రెడ్డి మాట్లాడుతూ యువతలో కంటి సంరక్షణ పట్ల అవగాహన పెంచడం చాలా అవసరమన్నారు.నేత్ర ఆరోగ్యంపై చిన్న జాగ్రత్తలు కూడా పెద్ద సమస్యలను నివారించగలవన్నారు.అనంతరం కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తమ ఆరోగ్యంపై, ముఖ్యంగా నేత్ర ఆరోగ్యంపై శ్రద్ధ చూపా లన్నారు. ఈ తరహా సేవా కార్యక్రమాలు సమా జానికి ఆదర్శంగా నిలుస్తాయన్నారు.ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాయుడు మాట్లాడుతూ డిజిటల్ యుగంలో ఎక్కువ సమయం స్క్రీన్ ముందు గడిపే విద్యార్థులు తరచుగా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వై.అరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సామాజిక సేవ ద్వారా విద్యార్థుల్లో బాధ్యతాభావం పెంపొందించడమే ఎన్ఎస్ఎస్ లక్ష్యమన్నారు.ఈ నేత్ర శిబిరం ఆ దిశగా ఒక ముఖ్యమైన అడుగుగా అభివర్ణించారు.మేనేజర్ ఎమ్మానుయేల్ మాట్లాడుతూ డాక్టర్ అగర్వాల్ దృష్టి హాస్పిటల్ ఎల్లప్పుడూ సామాజిక సేవా కార్యక్రమాలకు కట్టుబడి ఉంటుందన్నారు.ఆదిత్య కళాశాలతో కలిసి పనిచేయడం మాకు ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.ఈ శిబిరంలో 220 మంది అధ్యాపకులు మరియు విద్యార్థులు తమ నేత్ర పరీక్షలు చేయించుకున్నారు.అందులో 50 మంది విద్యార్థులకు శస్త్రచికిత్స అవసరమని వైద్యులు సూచించారు.ఈ కార్యక్రమంలో హెచ్ అండ్ ఎస్ విభాగాధిపతి డాక్టర్ టి.అమరనాథ్ రెడ్డి,అధ్యాపకుడు ఈశ్వర్ రెడ్డి,కళాశాల డీన్లు,విభాగాధిపతులు,అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.




# ప్రజా సమస్యల త్వరితగతిన పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్



**నందలూరు మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారం దిశగా ముందుకు పోవాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మండల తహసీల్దార్లు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన బుదవారం రాజంపేట సబ్ కలెక్టర్ భావనతో కలసి మండల తహసిల్దార్ కార్యాలయం నకు రావడం జరిగింది. కార్యాల యంలో మండల స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్‌నిశాంత్‌కుమార్ సమావేశం నిర్వహించారు. మండలం లో ప్రజల నుండి వచ్చే పిర్యాదులు ఎక్కువ సమయం తీసుకోకుండా పరిష్కార దిశగా ముందుకు పోవాలని అన్నారు. ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కరించాలని ఉద్దేశ్యం తోనే ప్రభుత్వం నుండి వచ్చిన ఆదేశాల మండల అధికారులకు తెలియజేశారు. మండలాల నుండి జిల్లాలకు ప్రజలు సమస్యలను తీసుకుని రాకుండా వారి సొంత మండలం లోనే పరిష్కార దిశగా అధికా రులు చొరవ చూపియాలని ఆయన తెలియ జేశారు. ముఖ్యంగా రివినుకు చెందిన చాలా సమస్యలు పరిష్కారం దొరకడం లేదని ప్రజల నుండి చాలా పిర్యాదులు రావడం జరిగింది. ఇక నుండి సమస్య ప్రభావం బట్టి మండల లోనే వాటిని గుర్తించి ఎక్కువ సమయం తీసుకోకుండా పరిష్కార మార్గం చూపాలని స్థానిక తహసిల్దార్ అమరేశ్వరి సూచాలను ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజంపేట డివిజనల్ అధికారులు, మండల స్థాయి అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



# నాగిరెడ్డి గారి పల్లెలోనే చౌక దుకాణ సెంటర్‌ను కొనసాగించాలి

డీలర్ శిరీష సక్రమంగా నిత్యావసర సరుకులు పంపిణీ



**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** శెట్టిపల్లి గ్రామంలోని షాప్ నెంబర్ 21 చౌక దుకాణ సెంటర్ ను నాగిరెడ్డి గారి పల్లెలోనే కొనసాగించాలని మొరం వడ్డీ పల్లెకు చెందిన కొంతమంది గ్రామస్తులు బుధవారం తాసిల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డికి వినతి పత్రం అంద చేశారు. ప్రస్తుతం షాప్ నెంబర్ 21 నాగిరెడ్డి గారి పల్లెలో ప్రజలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్నారని కానీ ఈ షాపును కడియాల వాళ్ళ పల్లెకు మారుస్తున్నట్లు తెలిసిందన్నారు. ప్రస్తుతం పంపిణీ చేస్తున్న నాగిరెడ్డి గారి పల్లెకు కడియాల వాండ్లపల్లి కు 11 కిలోమీటర్ల దూరం ఉన్నట్లు తెలిపారు. చక్రాయపేట ఇండ్లు, రఘుపతి ఇండ్లు, దిగువ రాజుపల్లె హరిజనవాడ, దిగువ రాజు పల్లి, బండకాడపల్లి ,మొరం వడ్డేపల్లి, దండువారిపల్లి, చిన్నబిడికి తదితర గ్రామాలకు నాగిరెడ్డి గారి పల్లి రెండు కిలోమీటర్ల దూరం ఉన్నట్లు తెలిపారు. కావున దయచేసి షాప్ నంబర్ 21నాగిరెడ్డిగారిపల్లెలోనే కొనసాగేలా చూడాలన్నారు. నాగిరెడ్డి గారి పల్లి చౌక దుకాణం డీలర్ సదిపిరాళ్ల శిరీష ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు సరైన తోకాలతో నిర్ణీత సమయంలోనే ప్రజలకు అందుబాటులో ఉంటూ నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్నారని తెలిపారు. డీలర్ తో మాకు ఎటువంటి సమస్యలు లేవన్నారు. కావున డీలర్ గా శిరీషను కొనసాగిస్తూ నాగిరెడ్డి గారి పల్లెలోనే చౌక దుకాణం ఉండేలా చూడాలని కోరినట్లు తెలిపారు

# ఆయాన్ చికిత్స ఖర్చు ప్రభుత్వం భరిస్తుందని నారా లోకేష్ హామీ

– మంత్రి వాగ్దానాన్ని లెక్కచేయని స్థానిక టిడిపి నాయకులు

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** గత నెల 25న బి.కొత్తకోట పట్టణానికి చెందిన బాలుడు అయాన్ (9) ఆడుకునే సమయంలో ప్రమాదవశాత్తు గోడ పైనుండి పడి తీవ్రంగా గాయపడ్డాడు.ఆపరేషన్ చేయాలని వైద్యులు సూచించగా బాలుడి తల్లిదండ్రులు దాతలు ఆదుకోవాలని పలు పత్రికలలో వార్తలు ప్రచురిచితమైన సంగతి విదితమే. బాలుడు ఆరోగ్యం మెరుగుపడాలని స్థానిక ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి పెద్దిరెడ్డి,ఎంపీ మిథున్ రెడ్డి లక్ష రూపాయలు బాబు వైద్యం ఖర్చులకు అందించారు.ఈ వార్తపై స్పందించిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తన ట్విట్టర్ వేదికగా బాబుకు ఆపరేషన్ ఖర్చులను ప్రభుత్వం భరిస్తుందని పోస్ట్ చేశారు.కానీ స్థానిక టిడిపి నాయకులు దీనిపై స్పందించకపోవడంతో అయాన్ తల్లితండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమకు ఉన్న ఆస్తులు అమ్మి మరియు బాలుడుకు ఆపరేషన్ చేయించారు. కానీ బాలుడికి ప్రభుత్వం నుంచి సాయం అందలేదని బి.కొత్తకోటకు చెందిన బాలుడు తండ్రి షమీవుల్లా వాపోయారు.దేవుడు వరమిచ్చిన పూజారులు అడ్డుపడ్డట్టు తమను స్థానిక టిడిపి నాయకులు పట్టించకపోగా,కనీసం బాలుడిని పరామర్శించడానికి ఎవరూ రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.పెద్దమనుష చాటుకున్న మంత్రి నారా లోకేష్ మాటను కూడా టిడిపి నాయకులు పెడచెవినపెట్టారన్నారు.నారా లోకేష్ ఆదుకుంటామని హామీ ఇచ్చారని, తమ బాబు మందులు ఖర్చు వచ్చే ఆర్థిక సహాయం కూడా నిలిచిపోయాయని తల్లిదండ్రులు వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు, స్థానికటిడిపినాయకులు నారా లోకేష్ ఇచ్చిన మాట నిలిపే విధంగా చూడాలని తల్లిదండ్రులు విజ్ఞప్తి చేశారు.



# అన్నా క్యాంటీన్లు నెలకొల్పి ప్రజల్లో దేవుడయ్యాడు చంద్రన్న

ఒంటిమిట్ట గ్రామ కమిటీ అధ్యక్షుడు పత్తి సుబ్బరాయుడు



**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్ :** ప్రతి మండలంలోనూ అన్నా క్యాంటీన్లు నెలకొల్పి కేవలం ఐదు రూపాయలకే భోజనంఅనిప్రజలుహర్షం వ్యక్తం చేస్తున్నారు ఆంధ్ర సీఎంగా ప్రమాణస్వీకారం చేసినప్పటి నుంచి అన్న క్యాంటీన్లు యధావిధిగా ప్రతి మండలంలోనూ నెలకొల్పబడ్డాయి అందుకే చంద్రన్న ప్రజల్లో దేవుడయ్యాడు. అంతేకాకుండా స్త్రీ నిధి పేరుతో మహిళలకు పెద్దపీట వేశారు. ప్రతి మహిళ శ్రీనిధి పేరుతో బ్యాంకు రుణాలను పొంది వారి కుటుంబ ఇబ్బందులను తొలగించుకుంటున్నారు. అంతేకాకుండా అమ్మబడి పథకం ద్వారా ఒక కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉన్నా అంతమందికి అమ్మ ఒడి పథకము ద్వారా సుజాత పిల్లల భవిష్యత్తు కోసం అందరికీ 15వేల రూపాయల లెక్కన పిల్లలకందరికీ అందించి తల్లితండ్రుల గుండెల్లో దేవుడై నిలిచారు మన చంద్రన్న అన్నారు

# నేటి నుండి ఉలవలు పంపిణీ

**సంబేపల్లి మేజర్ న్యూస్ :** సంబేపల్లి మండల వ్యాప్తంగా ఉన్న రైతు భరోసా కేంద్రాలవద్ద (గురువారం )నేటి నుండి ఉలవలు పంపిణీ చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి కిషోర్ నాయక్ తెలిపారు. సంబేపల్లి మండలానికి 250 క్వింటాళ్లుఉలవలుమంజూరైనట్లు తెలిపారు. ప్రభుత్వ ధర 10 కిలోల ప్యాకెట్ 560 రూపాయలు అని 80 శాతం సబ్సిడీతో రైతులకు అందజేస్తు న్నట్లు తెలిపారు. సబ్సిడీ 448 రూపాయలు కాగా రైతు 112 రూపాయలు చెల్లించి పదికిలోలబ్యాగుపొందవచ్చుఅన్నారు.ఒక్కో రైతుకుపది కిలోలు మాత్రమే ఇస్తున్నట్లుతెలియజేశారు.ఈఅవకాశాన్నిసద్వినియోగంచేసుకోవాలని తెలిపారు.

## రేపు మదనపల్లెలో ఉచిత మెగా వైద్యశిబిరం

– మాజీ డిసిహెచ్ఎస్ డాక్టర్ పాల్ రవికుమార్ వెల్లడి



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మదనపల్లె పట్టణం,కజిన్స్ వీధిలోని జీయాన్ ఈఎన్టీ పాయింట్ నందు రేపు అనగా శుక్రవారం ఉచిత మెగా వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు మాజీ డిసిహెచ్ఎస్,ఈఎన్టీ స్పెషలిస్ట్ డాక్టర్ పాల్ రవికుమార్ తెలిపారు. బుధవారం స్థానిక కజిన్స్ స్ట్రీటులోని జియాన్ ఈఎన్టి పాయింట్ నందు డాక్టర్ పాల్ రవికుమార్ విలేకరులతో మాట్లాడుతూ గత 23 సంవత్సరాలుగా తమ సోదరి,తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తూ పట్టణ ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నా మన్నారు.శుక్రవారం నిర్వహిస్తున్న 23వ ఉచిత మెగా వైద్య శిబిరంలో చెవి,ముక్కు గొంతు,తల, మెడకు సంబంధించిన వ్యాధులకు చికిత్సలు, దీంతోపాటు చర్మవ్యాధులు, దంత సమస్యలుక్యాన్సర్ జబ్బులకు నిష్ణాతులైన వైద్యులచే ఉచిత పరీక్షలు చేసి,ఉచిత మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.కావున ఈ సదావకాశాన్ని పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అన్నమాచార్య యూనివర్సిటీలో ఓరియంటేషన్ కార్యక్రమం



**రాజంపేట,మేజర్‌న్యూస్ :** అన్నమాచార్య యూనివర్సిటీలో మొదటి సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థుల కోసం ఓరియంటేషన్ కార్యక్రమం గురువారం సాయంత్రం 4:00 గంటలకు యూనివర్సిటీ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించబడనుంది.ఈ కార్యక్రమానికి ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ మరియు సినీ నటుడు కె.వి. ప్రదీప్ ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థులకు ప్రేరణాత్మక ప్రసంగం చేయనున్నారు. ఆయన సానుకూల దృక్పథం, ఆత్మవిశ్వాసం, లక్ష్యనిర్ధారణ మరియు విజయ సాధన అంశాలపై విద్యార్థులకు ఉత్తేజకరమైన సందేశాన్ని అందించనున్నారు.ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఛాన్సలర్, వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్, డీన్లు, ప్రిన్సిపాళ్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొననున్నారు.

# ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

■ సోమేశ్వర స్వామి ఆలయంలో శివనామస్మరణతో మారు మ్రోగి ■ జ్వాలా తోరణం దర్శనం కోసం భక్తులు కిటకిటలాడిన ఆలయం





**చిట్వేలి మేజర్ న్యూస్ :** కార్తీక పౌర్ణమి వేడుకలు శివాలయాలలో అంబరాన్నంటాయి అత్యంత భక్తి శ్రద్ధలతో బుధవారం, తెల్లవారుజామున నుండి భక్తులు శైవ క్షేత్రాలకు చేరుకొని భక్తిశ్రద్ధలతో దీపాలు వెలిగించారు. బ్రహ్మ స్నానాలు ఆచరించి సతీపతి సమేతంగా ఆలయానికి విచ్చేయడం కార్తీక పౌర్ణమి విశిష్టత సంతరించుకుంది. ఉదయం నుండి స్వామి అమ్మవార్లకు అభిషేకాలు స్వామికి రుద్రాభిషేకం, అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు సురేంద్ర శర్మ, పవన్ శర్మ, చూడముచ్చటగా పండ్లతో సుందరంగా స్వామి అమ్మవార్ల అలంకారం నిర్వహించారు. భువనేశ్వరి శ్యామలాంబ సమేత సోమేశ్వర స్వామి, శివాలయంలో కార్తీక పౌర్ణమి విశేష పూజలు ఘనంగా నిర్వహించారు. సాయంత్రం 6 గంటల నుండి జ్వాలా తోరణం వెలుగు చూసేందుకు ఆ వెలుగులో స్వామిని దర్శించుకునేందుకు వందలాది మంది భక్తులు ఆలయానికి చేరుకున్నారు. శివనామ స్మరణతో ఆలయం మారుమ్రోగింది. హర హర మహాదేవ్ అంటూ నినాదాలు చేస్తూ భక్తులు పరవశించిపోయారు. జ్వాలా తోరణం వెలుగులో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. జ్వాలా తోరణం విభూదిని స్వీకరించేందుకు భక్తులు ఎగబడ్డారు. ఎక్కడే కానీ ఎటువంటి అవాంఛనీయ ఘటన తలెత్తకుండా రైల్వే కోడూరు సిఐ వెంకటేశ్వర్లు, తమ సిబ్బందితో ఆలయం లోపల బయట గట్టి ఏర్పాట్లు చేశారు. ఆలయ నిర్వాహకులు పోలీసులకు పూర్తి సహకారాలు అందించారు. ఆలయంలో ఇలాంటి కార్యక్రమాలు జరిగేటప్పుడు సేవకులు సొంతంగా వారికి వారి ఆలయంలో చేరుకుని భక్తులకు సేవలందిస్తారు. అత్యంత పురాతన ఆలయం మట్టి రాజులకాలంలో నిర్మాణం జరిగిన ఆలయం బ్రహ్మ సూక్తం ఉన్న శివలింగం దర్శన భాగ్యం ప్రజలకు మహాభాగ్యం అన్న విధంగా ఈ ఆలయ దర్శనానికి వందలాది మంది భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకునేందుకు వచ్చారు. జ్వాలాతోరణ కార్యక్రమం అనంతరంభక్తులకు యధావిధిగా క్యూలైన్లో స్వామి అమ్మవార్లకు దర్శనాన్ని ఏర్పాటు చేశారు. ఆలయానికివిచ్చేసినభక్తులకు తీర్థప్రసాదాల వినియోగాన్ని ప్రత్యేకంగా నిర్వహించి అందజేశారు.






# ఈ నెల 9న ఏఐబిఎస్ఎస్ నూతన కమిటీల ప్రమాణ స్వీకారోత్సవం

■ ఏఐబిఎస్ఎస్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు నాగు నాయక్ వెల్లడి ■ బంజారాలు పెద్దఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపు



**మదనపల్లె టౌన్,మేజర్న్యూస్ :** ఈ నెల 9వ తేదీ అనగా (ఆదివారం) ఉదయం 8:30 గంటలకు పుంగనూరు రోడ్డు సుగాలిమిట్ట సేవాఘడ్ నందు,బోగ్ బండారో కార్యక్ర మం మరియు ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం అన్న మయ్య జిల్లా నూతన కమిటీ మరియు మండల కమిటీ, పట్టణకమిటీలప్రమాణ స్వీకార మహోత్సవాన్ని జయప్రదం చేయాలని అన్నమయ్య జిల్లా అధ్యక్షులు బి.నాగూ నాయక్,జిల్లా ప్రధాన కార్యదర్శి బి.శంకర్ నాయక్,జిల్లా కోశాధికారి బి.రవీంద్ర నాయక్, జిల్లా యువ జన అధ్యక్షులు ఎం.మనోజ్ కుమార్ నాయక్ పిలుపు నిచ్చారు. బుధవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి అన్నమయ్య జిల్లాలోని పీలేరు, తంబళ్లపల్లి, మదన పల్లి,పుంగనూరుతోపాటు జిల్లాలోని అన్ని మండలాలలో ఉన్న బంజారా ప్రజ లు హాజరై విజయవంతం చేయవల సినదిగా కోరారు. ఈ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథులుగా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జాతీయ నాయకులు విశ్రాంత అడిషనల్ డిజిపి డి.టి నాయక్, విశ్రాంత ఐజిపి కొర్ర జగన్నాథరావు నాయక్,విశ్రాంత ఎస్పీ బి.ఎల్ రవీంద్ర నాయక్,మరియు రాష్ట్ర అధ్యక్షులు బాణావత్ చక్రి నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జటావత్ రాంబాబు నాయక్,రాష్ట్ర సంయుక్త కార్యదర్శిఎం.రామ చంద్రనాయక్,రాష్ట్ర యువజన అధ్యక్షులు ఎం.విష్ణు చౌహాన్లు విచ్చేస్తున్నారన్నారు. కావున అన్నమయ్య జిల్లాలోని బంజారా తండాల ప్రజలు, నాయక్, కార్భరి,డావ్ లు విచ్చేసి మన జాతిని ముందుకు నడిపించి, అభివృద్ధి,సంక్షేమ ఫలాలతో పాటు రాజ్యాంగంనుండిసంక్రమించినహక్కు లను సాధించు కోవడం కోసం అండగా నిలవాలనికోరారు. అలాగే జిల్లా,మండల,పట్టణకమిటీల పురోగతికి అమూల్యమైనసలహాలు,సూచనలు అందించి ముందుకు నడిపించాలని ఆకాంక్షించారు.

# విపత్కర పరిస్థితుల్లో విద్యార్థినులకు కరాటే ఓ ఆయుధం

■ ఆత్మరక్షణ కోసం కరాటే విద్యను అభ్యసించాలి ■ ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పిలుపు



**మదనపల్లె,మేజర్న్యూస్ :** విద్యార్థినులు ఆత్మ రక్షణ కోసం కరాటే విద్యను అభ్యసించాలని మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల మరియు కళాశాలల విద్యార్థినుల కోసం ఏర్పాటు చేసిన సెల్ఫ్ డిఫెన్స్ కరాటే శిక్షణా కార్యక్రమానికి మదన పల్లి శాసనసభ్యులు యం.షాజహాన్ బాషా ముఖ్య అతిధిగా హాజరై జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రారంభించడం జరిగింది. బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఆత్మ రక్షణ కార్యక్రమ ప్రారంభోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కరాటే మాస్టర్ మణి సాయి ఆధ్వర్యంలో కరాటే విద్యార్థులు చేసిన విన్యాసాలు ఆహుతులను,విశేషంగా విద్యార్థులను ఆకట్టుకున్నాయి. అనంతరం ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ విద్యార్థులు బాల్యం నుంచే ఆత్మ రక్షణ కోసం కరాటే వ్యక్తిని అభ్యసించాలని సూచించారు. అనుకో కుండా ఎదురయ్యే సంఘటనలను,ఆపదలను,ఆత్మ విశ్వాసంతో ఎదుర్కోవడానికి కరాటే విద్య ఉపయోగపడుతుం దన్నార ఇందు కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని పేర్కొన్నారు. కరాటేను అభ్య సించడం ద్వారా స్వియ రక్షణ పొందవచ్చు నన్నారు. స్వర్గీయ కరాటే మాస్టర్ ఏ.ఆర్ సురేష్ ఆశయ స్ఫూర్తితో మణిసాయి చేస్తున్న కృషిని అభినందించారు. అనంతరం ఎమ్మెల్యేని కరాటే మాస్టర్ మణిసాయి శాలువ,గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి,టిడిపి నాయకులు రామిశెట్టి కృష్ణ (కమలామర్రి),ఉపాధ్యాయులు కరాటే విద్యార్థులు,పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# విశ్వం డిగ్రీ కళాశాలలో ఆర్థిక విద్యపై రెండు రోజుల వర్క్‌షాప్




**కురబలకట,మేజర్న్యూస్ :** విశ్వం డిగ్రీ కళాశాలలోని మేనేజ్‌మెంట్ స్టడీస్ (బిబిఎ) విభాగం ఆధ్వర్యంలో నవంబర్ 3 నుండి 4 వరకు యువ పౌరులకు ఆర్థిక విద్య అనే అంశంపై రెండు రోజుల వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ బి.నాగార్జున (బి.టెక్,ఎంబీఏ, సిఐసి,సెట్,పిహెచ్‌డి) ,సెక్యూరిటీస్ మార్కెట్ ట్రైనర్ - సెబీ,ఎన్ఐఎస్ఎం (ముంబై) వనరుల వ్యక్తిగా వ్యవహరించారు. విద్యార్థులకు ఆర్థిక పెట్టుబడులు,షేర్ మార్కెట్ పెట్టుబడుల ప్రాముఖ్యత,వ్యక్తిగత ఆర్థిక ప్రణాళిక వంటి అంశాలపై అవగాహన కల్పించారు. వర్క్‌షాప్‌లో దాదాపు 200 మంది బిబిఎ విద్యార్థులు పాల్గొని ఆర్థిక వ్యవహారాలపై విలువైన జ్ఞానం పొందారు. కళాశాల యాజమాన్యం ఇలాంటి వర్క్‌షాప్‌లు విద్యార్థుల్లో ఆర్థిక చైతన్యం పెంచడంలో కీలకపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపలు ఎం.ప్రభాకర్‌రెడ్డి,డాక్టర్‌సి.రఘునాథరెడ్డి,పి.రాజగోపాల్,మొహమ్మద్ అర్షాద్, డి.సుధాకర్,పి.శివప్రసాద్,ఎం.శివప్రసాద్,డి.రెడ్డెప్ప తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షా కేంద్రాలు పరిశీలన...




**ములకలచెరువు, మేజర్న్యూస్ :** ములకలచెరువు, తంబళ్లపల్లె మండలంలో మార్చి నెలలో జరిగే టెన్త్ పరీక్ష కేంద్రాలను బుధవారం అసిస్టెంట్ కమిషనర్ ఫర్ గవర్నమెంట్ ఎగ్జామ్స్ కొండూరు శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ములకలచెరువు, తంబళ్లపల్లె ఎగ్జామ్స్ సెంటర్లు మోడల్ స్కూల్, జడ్పీ హైస్కూల్లో మౌలిక వసతులు, తరగతి గదులు, డెస్కులు, విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్లు, తాగునీరు, మరుగుదొడ్లు వంటి తదితర అంశాలను పరిశీలించారు. ఆయన వెంట ఎంఈఓ లు వెంకటరమణ, త్యాగరాజు,నాగ సుబ్బరాయుడు, ఎగ్జామ్ సెంటర్ల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, హేమంత్ కుమార్, ఇంచార్జ్ ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యం, ముషీద్ హుస్సేన్, కిరణ్ మరియు డీఈఓ కార్యాలయ సూపరింటెండెంట్ రవి పాల్గొన్నారు.

# నా తల్లిదండ్రుల లాంటివారు వారి రుణం తీర్చుకోలేను



మాదినేని కనకరాజ

**చిట్వేలి, మేజర్న్యూస్ :** కన్నతల్లి తండ్రుల లాంటి వారు అలాంటి వారి రుణం తీర్చుకోవడం వారిని స్మరించుకోవడం ఎంత చేసిన వారి రుణం తీర్చుకోలేనని రాజు కుంట మాదినేని కనకరాజ, వెల్లడించారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా చిట్వేలి రాపూర్ రోడ్డు తిమ్మాయపాలెం క్రాస్ రోడ్ వద్ద వెలసిన నారాయణ తపోవన ఆశ్రమం శివాలయంలో కోడిదల రామయ్య, ధర్మపత్ని నాగమ్మ, వారి జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాదినేని కనకరాజా ,మాట్లాడుతూ ప్రతి ఒక్కరం రుణం తీర్చుకోవాలని అనుకుంటాం కానీ కన్న తల్లిదండ్రుల రుణం తీర్చుకోగలమా? అలాంటి వారే వీరని వారి రుణం కూడా నేను తీర్చుకోలేనని వారి జ్ఞాపకార్థమే ఆలయంలో అన్న ప్రసాదాన్ని ఏర్పాటు చేశామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ తపోవన ఆశ్రమం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా అయ్యప్ప గ్రామోత్సవం



**నందలూరు మేజర్‌న్యూస్:** నందలూరు మండలంలోని నాగిరెడ్డి పల్లి మేజర్ పంచాయతీ పరిధిలో గల అరవపల్లి నందు వెలసిన శ్రీ కృష్ణ దేవాలయం నుండి బస్ స్టాండ్ సెంటర్ వరకు యాదవ సంఘం అధ్యక్షుడు కుర్రా సుబ్రమణ్యం (కర్రా మణి) ఆధ్వర్యంలో అయ్యప్ప గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథిలుగా రాజంపేట శాసన సభ్యులు అకేపాటి అమరనాథ్ రెడ్డి, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి లు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీక మాసంలో కార్తీక పౌర్ణమి ఎంతో విశిష్టగా ప్రజలు జరుపుకోవడం జరుగుతుందని ముఖ్యం గా హరిః హర సుతుడు అయ్యప్ప దేవునికి ప్రీతి అయిన ఈ మాసం అందులో భాగం గా ఆ దేవ దేవునికి గ్రామోత్సవం నిర్వహించడం మా పూర్వ జన్మ సుకృతం అని అన్నారు. అయ్యప్ప భక్తులు మరియు కోలాట బృందం వారు నృత్యాలు ఆకరుకున్నాయి. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు, టిడిపి నాయకులు, వైసీపీ నాయకులు, అయ్యప్ప భక్తులు, మహిళా భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.



# ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు...



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండల కేంద్రంలో వెలసిన శివాలయాలలో బుధవారం కార్తీక మాసంలో అత్యంత పవిత్రమైన రోజుగాభావించేకార్తీకపౌర్ణమివేడుకలుఘనంగా నిర్వహించారు. వేకువజాము నుంచే భక్తులు శైవ, వైష్ణవ ఆలయాలకు, అందుబాటులో ఉన్న చోట్ల జలాశయాలకు భక్తులు స్నానాలు చేసి పుణ్యకార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరంమహిళలుఆలయ ప్రాంగణాల్లో, ఉసిరి చెట్ల వద్ద, నదీతీరాలలో దీపాలు వెలిగించిపూజలునిర్వహించారు.ప్రత్యేకపూజలు, అభిషేకాలు, శైవ క్షేత్రాలలో శివనామస్మరణతోఆలయాలుమార్మోగాయి.భక్తులుశివలింగానికి పాలు, జలాభిషేకాలు,రుద్రాభిషేకాలునిర్వహించారు.భక్తులుకార్తీక పౌర్ణమి వ్రతాలను ఆచరించి,దానధర్మాలుపలుచోట్ల భక్తులకు అన్నదానం కూడా ఏర్పాటు చేశారు.

# భక్తుల సందడిలో శివాలయాలు



**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** కార్తీక పౌర్ణమిసందర్భంగా మండలంలోని మోటకట్ల శివాలయం సంబేపల్లి పశుపతి నాద ఆలయం చిన్న జంగంపల్లి శివాలయాలలో భక్తులు కార్తీక పూజలు చేశారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం తెల్లవారుజామున నుంచే భక్తులు స్నానాలచరించి ఆలయాలలో కార్తిక పౌర్ణమి పూజలు చేశారు. ఆలయాలు భక్తులతో కిటకిట లాడాయి. మహిళలు ఉదయం, సాయంత్రం ఆలయాలకు చేరుకుని 11నుంచి 365 సంఖ్యలతో దీపాలు వెలిగించారు. శివాలయాలలో అర్చక పూజారులు భక్తుల శివ నామ స్మరణల తో మారుమోగాయి. అభిషేక పూజలు నిర్వహించారు. మహిళలు దీపాలు వెలిగించి లింగాస్టకం చదివారు.అనంతరం అర్చక పూజారులు భక్తులకు అర్చన చేసి స్వామి వారి దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు పంపిణి చేశారు.



# కార్తీక పౌర్ణమి నాడు దీపారాధన ముక్కోటి దేవతల పూజతో సమానం



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** కార్తీక పౌర్ణమి నాడు దీపారాధన చేయడం ముక్కోటి దేవతలను పూజించినంత పుణ్యఫలాన్ని ఇస్తుందని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. కార్తీక పౌర్ణమి నాడే వెయ్యేళ్ళ రాక్షస పాలన అంతరించిన శుభ సందర్భంగా మహా శివుడు తాండవం చేశారని పురాణాలు చెపుతున్నాయన్నారు. కార్తీక పౌర్ణమి అటు శివునికి,ఇటు విష్ణుమూర్తికి ప్రియమైన రోజు అని,ఈ రోజున దీపాలు వెలిగించడం పుణ్యప్రదం, శుభప్రదమని అన్నారు.ప్రతి ఇంటా కార్తీక దీపాల వెలుగులు నిండాలని, హరి హరాదుల ఆశీస్సులు ప్రజలందరికీ కలగాలని ఆయన ఆకాంక్షించారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి ప్రజలకు కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

# కార్తీక పౌర్ణమి భుజంగేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్సీ బత్యాల



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** కార్తీక మసంలో కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని రైల్వేకోడూరు పట్టణంలోని భుజంగేశ్వర స్వామి దేవాలయంలో ఏర్పాటుచేసిన పౌర్ణమి వేడుకలకు ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా విచ్చేసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయుడు. స్వామివారి దర్శనం అనంతరం బత్యాల (కార్తీకదీపం )జ్యోతిప్రజ్వలచేశారు.ఈ సందర్భంగా వేద పండితులు బత్యాల ని శాలువాలు పూలమాలతో ఘనంగా సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేసి వేదమంత్రాలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



# ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి

**రాజంపేట క్రైమ్ మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా పెనగలూరు మండలం పల్లపాడు గ్రామంకు చెందిన వెంకటేష్ (32)అనే వ్యక్తి బుధవారం ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందాడు.ఆలయంలోకి వెళ్లేందుకు కాళ్లు చేతులు కడుక్కునేందుకు వెంకటేష్ చెరువులోకి దిగినట్లు తెలిసింది.ఈత రాకపోవడం, పెద్ద గోతులు ఉండడంతో అందులో పడి మృతి చెందాడు.మృతి చెందిన వెంకటేష్ నీటి పై తేలడంతో గమనించిన చిన్న పిల్లలు స్థానికులకు సమాచారం అందించారు. హుటాహుటిన రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రి తరలించగా అప్పటికె మృతి చెందినట్లు డాక్టర్ లు నిర్ధారించారు.మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

